RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి

KARIMNAGAR VOLUME:17 ISSUE:359 SUNDAY ,APRIL ,26,2026 PAGES:20 COST: 5 /-

కరీంనగర్ సంపుటి :17 సంచిక :359 ఆదివారం, ఏప్రిల్ 26, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1

## జెండా ఊపి ప్రారంభించిన సిఎం రేవంత్

తెలంగాణ పత్రిక ప్రతినిధి

హైదరాబాద్ స్కైరూట్ ఏరోస్పేస్ వేదికగా దేశపు తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1 ప్రయాణం మొదలు కానుంది. ఇందులో భాగంగా మ్యాక్స్-క్యూ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, పలువురు అధికారులు హాజరయ్యారు. శ్రీహరి కోటకు పంపనున్న రాకెట్ విక్రమ్-1ను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. ఫ్రీ ఫ్లైట్ పరీక్షలన్నింటినీ పూర్తి చేసుకొని తదుపరి ప్రయోగం కోసం.. సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్‌కు ఇది చేరుకోనుంది. ఇండియాలోనే తొలి ప్రైవేట్ రాకెట్ గా రికార్డుకెక్కిన విక్రమ 1 రాకెట్ ను ఫ్లాగ్ ఆఫ్ చేసి శ్రీహరి కోటకు పంపారు సీఎం రేవంత్ రెడ్డి. 2026 ఏప్రిల్ 25న శంషాబాద్ ఏరోస్పేస్ పార్క్‌లోని స్కైరూట్ సంస్థను సందర్శించారు సీఎం. ఆ సంస్థ తయారు చేసిన భారత తొలి ప్రైవేట్ - మిగతా2లో




## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు అంగీకరించాం



తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం సహా పలు డిమాండ్లకు తమ ప్రభుత్వం అంగీకరించిందని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు , అధికార ప్రతినిధులతో ఆయన వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రెండు రోజుల సమ్మెలోనే పలుమార్లు - మిగతా2లో

## కవిత పార్టీతో ఒరిగేదేమీ లేదు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

కల్వకుంట్ల కవిత నేడు తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ పేరు ప్రకటించారు. ఇక కవిత కొత్త పార్టీపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పందించారు. కేఏ పాల్ కూడా పార్టీ పెట్టారని గుర్తు చేశారు. ఏ పార్టీ ప్రజల గురించి ఆలోచిస్తుంది.. అనేది ప్రజలు ఆలోచించాలని పిలుపు నిచ్చారు. - మిగతా2లో

## తెలంగాణ రాజకీయ యవనిక పై కొత్త పార్టీ

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భవించింది. కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో ఏర్పాటు చేసిన భారీ సభలో పార్టీ పేరును కవిత ప్రకటించారు. - మిగతా2లో




## మరో 47మంది అజ్ఞాత మావోల లొంగుబాటు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణలో మావోయిస్టు ఉద్యమం అంతిమదశకు చేరు కోవడంతో మిగిలిన వారు కూడా లొంగుబాట పట్టారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మొత్తం 47 మంది అజ్ఞాత మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో చేరారు. - మిగతా2లో



## అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

బీఆర్ఎస్ పాలనలో అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తూ ముందుకు వెళ్తున్నామని రెవెన్యూ మంత్రి పొంగులేటి తెలిపారు. గత ప్రభుత్వం ప్రారంభించిన పథకాలతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూడా ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్షం చేస్తున్న అసత్య ఆరోపణలను లెక్కచేయకుండా, పేదవాడే ఎజెండాగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వివరించారు. భూములకు సంబంధించిన సమస్యల పై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి - మిగతా2లో



## మే 9న ప్రధాని మోడీ పర్యటన

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో వచ్చే నెల 9వ తేదీన పర్యటించనున్నారు. ప్రధాని పర్యటనలో భాగంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉంది. ఈ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారని తెలుస్తోంది. అలాగే ఇప్పటికే పూర్తయిన కొన్ని ప్రాజెక్టులను జాతికి అంకితం చేసే కార్యక్రమాలు కూడా ఉండే అవకాశముంది. ముఖ్యంగా ఎంఎంటిఎస్ - మిగతా2లో



## బిఆర్ఎస్ ఉండి అవినీతిలో భాగస్వామ్యం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే కవిత బయటకు వచ్చి పార్టీ పెట్టి ఉంటే ప్రజల్లో మంచి ఆదరణ వచ్చేదని కాంగ్రెస్ భువనగిరి లోక్‌సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి చెప్పు కొచ్చారు.అధికారంలో ఉండగా అవినీతి లో భాగస్వామ్యం అయిన కవిత ఇప్పుడు పార్టీ పెట్టి - మిగతా2లో



## మహిళ విద్యా,ఉపాధి పై ప్రభుత్వం దృష్టి

తెలంగాణ పత్రిక ప్రతినిధి

మహిళల విద్య, ఉపాధిపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. మహిళల ఆర్థికాభివృద్ధికి క్రమశిక్షణ, లాభదాయక వ్యాపారాల పై దృష్టి పెట్టాలని సూచించారు. టీనేజ్ బాలిక ల కోసం స్నేహా సమ్మర్ - మిగతా2లో



## అజారుద్దీన్, కోదండ రామ్‌లకు ఊరట

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీలకు గ్రీన్ సిగ్నల్



తెలంగాణ పత్రిక ప్రతినిధి

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం ప్రతిపాదించిన అజారుద్దీన్, కోదండరాం అభ్యర్థిత్వాలకు లైన్ క్లియర్ అయ్యింది. వారిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదిస్తూ గవర్నర్ శివప్రతాప్ శుక్లా - మిగతా2లో

## కవిత పార్టీతో ఒరిగేదేమీ లేదు

-మొదటిపేజీ తరువాయి

ఏ పార్టీ ప్రజల గురించి ఆలోచిస్తుంది.. అనేది ప్రజలు ఆలోచించాలని పిలుపు నిచ్చారు. 12 ఏళ్ల పాలనలో నరేంద్ర మోడీ అవినీతి రహిత పాలన అందించారని చెప్పారు. 'గతంలో టీఆర్ఎస్.. ఇప్పుడు బీఆర్ఎస్ పుట్టబోయే బిడ్డ పేరు టీఆర్ఎస్ అంటా.. ఎన్ని పార్టీలు వచ్చినా.. ఎన్ని పార్టీలు ఉన్నా బీజేపీకి ఇబ్బంది లేదు.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని రామచందర్‌రావు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. టీఆర్ఎస్ అధినేత్రి కవిత పార్టీ ఆవిర్భావ సభలో బీజేపీపై ఫైర్ అయ్యారు. తెలంగాణ నుంచి 7 మండలాలు లాక్కుంటే బీజేపీ ఎంపీలు మాట్లాడటం లేదన్నారు. 'విభజన హామీలు నెరవేర్చకపోతే బీజేపీ ఎంపీలు మాట్లాడరు. సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకి బీజేపీ. తెలంగాణ బీజేపీ ఎంపీలకు సవాల్ విసురుతున్నా.. తెలంగాణ తల్లి బిడ్డలైతే ఏపీలో కలిసిన కనీసం 5 గ్రామాలను వెనక్కి వచ్చేలా చూడాలి. భద్రాచలం వద్ద ఉన్న 5 గ్రామాలు పోతే రాముడి గుడి మునుగుతుంది. గ్రామాలను వెనక్కి తీసుకురావడానికి జాగృతి తరఫున కేంద్రానికి లేఖ రాశాం. మూడు పార్టీలపై అలుపెరగని పోరాటానికి కార్యకర్తలంతా సిద్ధం కావాలని కవిత పేర్కొన్నారు.

## మరో 47మంది అజ్ఞాత మావోల లొంగుబాటు

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యంగా హేమ్లా ఇతు (అలియాస్ విజ్జా), పోడియం లచ్చు (అలియాస్ మనోజ్) వంటి నాయకులు ఈ జాబితాలో ఉన్నారని డీజీపీ తెలిపారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టులు భారీగా ఆయుధాలు కూడా అప్పగించారు. మొత్తం 32 ఆయుధాలు, అలాగే 515 తూటాలు పోలీసులకు సమర్పించినట్లు డీజీపీ వెల్లడించారు. వీటిలో ఎకె-47, పలు రకాల రైఫిల్స్‌తో పాటు పిస్టల్స్, రివాల్వర్, మస్కెట్ గన్స్ వంటి వివిధ రకాల ఆయుధాలు ఉన్నాయి.తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాస విధానం కారణంగా ఈ మావోయిస్టు కేడర్లు లొంగుబాటుకు ముందుకొచ్చారని చెప్పారు. దక్షిణ బస్తర్ డివిజన్ ప్రస్తుతం పూర్తిగా నిర్వీర్య స్థితికి చేరిందని కూడా డీజీపీ వ్యాఖ్యానించారు. లొంగిపోయిన వారిలో ఖఒఉం బెటాలియన్‌కు చెందిన 4 మంది, ఆఐ÷ూజిఅకు చెందిన 28 మంది, అలాగే 9వ, 30వ ప్లాటూన్‌లకు చెందిన 15 మంది ఉన్నారని వివరించారు. ఇక తెలంగాణకు చెందిన కొంతమంది కీలక మావోయిస్టు నాయకులు ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. వారిలో లక్ష్మణరావు (గణపతి), పసునూరి నరహరి (సంతోషం), జాడి రత్నాభాయ్ (సుజాత), వార్త శేఖర్ (మంగు) ఉన్నారని పేర్కొన్నారు. వీరిని కూడా లొంగిపోవాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు. మావోయిస్టు ఉద్యమంపై తెలంగాణలో భద్రతా బలగాల చర్యలు మరింత ప్రభావం చూపుతున్నాయని డీజీపీ తెలిపారు. నజీవన స్రవంతిలో చేరి తెలంగాణ ప్రభుత్వ లొంగుబాటు, పునరావాస విధానం ద్వారా లభించే అన్ని ప్రయోజనాలను పొందాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు. గత రెండేళ్లలో తెలంగాణ పోలీసుల సమర్థవంతమైన పనితీరు వల్ల మొత్తం 818 మంది మావోయిస్టులు లొంగిపోగా, వారి నుంచి 334 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న మెరుగైన పునరావాస ప్యాకేజీలు, పోలీసులు సాగిస్తున్న అవగాహన కార్యక్రమాల వల్ల అడవి బాట పట్టిన వారు తిరిగి ఇంటికి చేరుకుంటున్నారని చెప్పుకొచ్చారు.

## మే9న ప్రధాని మోడీ పర్యటన

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యంగా ఎంఎంటిఎస్ 2ను జాతికి అంకితం చేసే అంశం ఈ పర్యటనలో ప్రధానంగా ఉండొచ్చని సమాచారం. హైదరాబాద్ నగర రవాణా వ్యవస్థను మెరుగుపరిచే ఈ ప్రాజెక్ట్ ప్రజా ప్రయాణానికి కీలకంగా మారనుంది. అలాగే ఎయిమ్స్ బీబీనగర్ ఆస్పత్రిని కూడా జాతికి అంకితం చేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ ఆస్పత్రి తెలంగాణతో పాటు సమీప రాష్ట్రాల ప్రజలకు కూడా వైద్యసేవల్లో పెద్ద మార్పు తీసుకురానుంది. ఇవే కాకుండా రాష్ట్రంలో పలు జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు చేయనున్నారని సమాచారం. రవాణా, కనెక్టివిటీ రంగాల్లో ఈ ప్రాజెక్టులు కీలకమని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఇక మరో అంశంగా మల్లారెడ్డి యూనివర్సిటీ పర్యటన కూడా ప్రధాని షెడ్యూల్‌లో ఉండొచ్చని చర్చ జరుగుతోంది. అయితే ఇది ఇంకా అధికారికంగా ఖరారు కాలేదని తెలుస్తోంది. ప్రధాని మోదీ పర్యటన తెలంగాణ అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభాలు, రవాణా మౌలిక సదుపాయాల విస్తరణ, ఆరోగ్య రంగంలో కొత్త సదుపాయాలపై కేంద్రీకృతమై ఉండే అవకాశాలు ఉన్నాయి. ప్రధాని అధికారిక షెడ్యూల్ పూర్తిగా ప్రకటించాల్సి ఉంది.

## బిఆర్ఎస్ ఉండి అవినీతిలో భాగస్వామ్యం

-మొదటిపేజీ తరువాయి

కల్వకుంట్ల కవిత కొత్త పార్టీపై ఎంపి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ పెట్టినందుకు ఆమెకు ధన్యవాదాలు తెలిపారు. అమ్మగా జేబులు చూసి కాదని.. కడుపు చూసి పాలిస్తానని కవిత చెప్పారని ప్రస్తావించారు. శనివారం హైదరాబాద్ లో కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు జేబులు చూసి పరిపాలించారని కవిత చెప్పారని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో గతంలో టీఆర్ఎస్‌ను ఏర్పాటు చేశారని ప్రస్తావించారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెలంగాణను కేసీఆర్ హయాంలో దోపిడీ చేశారని ఎంపీ చామల ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలోని పదేళ్లు కవిత ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. పంచుకునే వాటాల్లో తేడాలు వచ్చి ఆమె బయటకు వచ్చారని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని అన్నారు. కవిత ఇప్పుడు బయటకు వచ్చి సీఎం, సీఎం అని నినాదాలు చేయించుకుంటున్నారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డిని కర్కోటకుడు, హిట్లర్ అంటే కవితకు మార్కులు పడవని ఆక్షేపించారు. రేవంత్‌రెడ్డి రైతు రుణమాఫీ, ఫ్యూచర్ సిటీ, ఉద్యోగాలు, మూసీ ప్రక్షాళన చేస్తున్నందుకు కర్కోటకుడు అయ్యారా...? అని ఫైర్ అయ్యారు. కవిత పార్టీ పెట్టుకోవచ్చని, పోరాటం చేయొచ్చని, ప్రజల్లోకి వెళ్లవచ్చని తెలిపారు. తెలంగాణను దోచుకోవడానికే ఆమె సీఎం కావాలని అంటున్నారా..? అని నిలదీశారు. కవిత నిర్మాణాత్మక రాజకీయాలు చేస్తే స్వాగతిస్తామని తెలిపారు.

# తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1

-మొదటిపేజీ తరువాయి

శ్రీహరి కోటకు పంపనున్న రాకెట్ విక్రమ్-1ను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. ప్రీ ఫైలట్ పరీక్షలన్నింటినీ పూర్తి చేసుకొని తదుపరి ప్రయోగం కోసం.. సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్‌కు ఇది చేరుకోనుంది. ఇండియాలోనే తొలి ప్రైవేట్ రాకెట్ గా రికార్డుకెక్కిన విక్రమ 1 రాకెట్ ను ఫ్లాగ్ ఆఫ్ చేసి శ్రీహరి కోటకు పంపారు సీఎం రేవంత్ రెడ్డి. 2026 ఏప్రిల్ 25న శంషాబాద్ ఏరోస్పేస్ పార్క్‌లోని స్కైరూట్ సంస్థను సందర్శించారు సీఎం. ఆ సంస్థ తయారు చేసిన భారత తొలి ప్రైవేట్ కమర్షియల్ రాకెట్ విక్రమ్-1 గురించి తెలుసుకున్నారు. స్కైరూట్ సంస్థలో రాకెట్ తయారీ, టెక్నాలజీ తదితర అంశాల గురించి చర్చించారు. తొలి ప్రైవేట్ రాకెట్ తయారు చేసిన సంస్థ యాజమాన్యాన్ని అభినందించారు. రాకెట్ ను శ్రీహరికోట లోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి లాంచ్ చేయనున్నారు. దీంతో సీఎం రేవంత్ జెండా ఊపి శ్రీహరి కోటకు పంపారు. హైదరాబాద్‌కు చెందిన స్పేస్‌టెక్ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్ అభివృద్ధి చేసిన విక్రమ్-1 భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ కమర్షియల్ ఆర్బిటల్ రాకెట్. 2025 నవంబర్‌లో ఈ రాకెట్ ను ఆవిష్కరించారు. 480 కిలోల బరువున్న ఉపగ్రహాలను తక్కువ భూ కక్ష్యలోకి తీసుకెళ్లగలదు దీనిని పూర్తిగా కార్బన్ ఫైబర్‌తో నిర్మించడం విశేషం. ఇది 3ఆ ప్రింటెడ్ ఇంజన్‌లను కలిగి ఉండి.. పూర్తిగా కార్బన్-్గ÷బైర్ బాడీ రాకెట్. కార్బన్్గ÷బైర్ వాడటం వలన ఇది తేలికగా, బలంగా ఉంటుంది. సుమారు 300 - 480 కిలోల బరువున్న ఉపగ్రహాలను 500 కిలోమీటర్ల లో ఎర్త్ ఆర్బిట్ లోకి ప్రవేశపెట్టగలదు. 2026 లో త్వరలో అంతరిక్షంలోకి వెళ్లనుంది. భారత అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయ్ పేరు మీద ఈ రాకెట్‌కు 'విక్రమ్-1' అని పేరు పెట్టారు. ఇది పూర్తి స్వదేశీ సాంకేతికత తో, 100శాతం భారతదేశంలోనే తయారైంది.

# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు అంగీకరించాం

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మాట్లాడుతూ, రెండు రోజుల సమ్మెలోనే పలుమార్లు కార్మికులతో చర్చలు జరిపినట్లు తెలిపారు. వారి చిరకాల స్వప్నమైన ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, కార్మిక సంఘాల ఎన్నికలు, 11 శాతం పీఆర్సీ ప్రకటన పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. ప్రభుత్వం డిమాండ్లకు అంగీకరించడంతో కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలపై మంత్రుల బృందం సుమారు 15 గంటలు చర్చించి వారి సమస్యలను పరిష్కరించి, సమ్మెను విరమింపజేశారని అన్నారు. ఆర్టీసీ కార్మికుల అంశాలపై ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కేడర్ సంబరాలు నిర్వహించాలని సూచించారు. ఆర్టీసీ కార్మికుల ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించిందని అన్నారు. ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల ఎన్నికల నిర్వహణ, ఉద్యోగులకు 11 శాతం పీఆర్సీ ప్రకటనతో పాటు మిగిలిన సమస్యలను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గతంలో కార్మికులు 55 రోజుల పాటు సమ్మె చేస్తే గత ప్రభుత్వం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. ఆ రోజు సమ్మె సమయంలో 30 మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వానికి శత్రుత్వం ఉండదని, వారు కూడా కుటుంబ సభ్యులే అన్నారు. ఆత్మహత్య చేసుకున్న డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ కార్మికుల సమ్మె సమయంలో బీజేపీ, బీఆర్ఎస్ వ్యవహరించిన తీరు సరికాదని అన్నారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ శవరాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో మనం ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఉద్యోగ నియామకాలు, కారుణ్య నియామకాలు, సర్వీసు నుంచి తొలగించిన వారిని ఉద్యోగాల్లోకి తీసుకోవడం జరిగిందని అన్నారు. రోజుకు 65 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీలో ప్రయాణం చేస్తున్నారని తెలిపారు.

# తెలంగాణ రాజకీయ యవనిక పై కొత్త పార్టీ

-మొదటిపేజీ తరువాయి

ఈ మూడు పార్టీలకు వ్యతిరేకంగా పోరాడడమే ఎజెండగా ఐదు ప్రధాన హామీలతో పాంచజన్యం పూరించారు. ఏ కలలతో తెలంగాణ తెచ్చుకున్నామో అవి నిజం కాలేదన్నారు. తను తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్నారు. జాగృతి కార్యకర్తలు తెలంగాణ సాంస్కృతిక దీపాన్ని పదిలంగా కాపాడుకున్నారని చెప్పారు. కాళరాత్రిలో కాగడా వలే తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జాగృతి ఉద్యమకారులకు వెలుగునిచ్చింది. తెలంగాణ సమాజానికి కాంతిరేఖగా మారింది. మరోసారి బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసుకున్నాం. ఇవాళ నా జీవితంలో మరిచిపోలేని రోజు అవుతుంది. తెలంగాణ భవిష్యత్ రాసుకోవడానికి మనందరి భాగస్వామ్యం కావాలి. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ఉద్యమ రథం దారి తప్పింది. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోలేకపోయింది. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైంది. కొత్త రాష్ట్రంలో జరగాల్సిన పనులు సరిగా జరగలేదు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావించాం. కానీ, రైతులకు బేడీలు పడ్డాయి.. ఇసుక దందా వల్ల దళితులు దెబ్బలు తిన్నారు. ఫోన్లు ఎక్కడ వింటున్నారోనని భయం.. వ్యక్తిగత స్వేచ్ఛ లేదు. దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బతికింది. మనం అనుకున్న తెలంగాణ రాలేదనేది ముమ్మాటికీ వాస్తవం. ఆనాడు పరిపాలించిన కుటుంబంలో నేను కూడా ఒక భాగం. అందుకే కొన్ని విషయాల్లో సిగ్గుపడుతున్నా. తెలంగాణ ప్రజలను క్షమించాలని కోరుతున్నా అని ప్రకటించారు. తెలంగాణ సాధించినందుకు చాలా గర్వపడుతున్నా. జన్మధన్యమైందని భావిస్తున్నా. కానీ, తప్పులో నాకూ భాగం ఉన్నందుకు క్షమాపణ చెబితే సరిపోదు. సామాజిక తెలంగాణ కోసం నడుం బిగించి కష్టపడి పని చేయాలి. పని చేయడం కోసమే తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) ప్రజల ముందుకు వచ్చిందని అన్నారు. మా పని తీరు ఎలా ఉంటుందో ప్రజలు చూస్తారు. ప్రజలకు మంచి చేయాలంటే పోరాడితే సరిపోదు.. రాజకీయ అధికారం ఉండాలి. అది తోడైతేనే ప్రజలకు మంచి చేయగలం. ఏ పార్టీకైనా ఆత్మ, నేపథ్యం ఉండాలి. బీఆర్ఎస్ సాంకేతికంగా ఉన్నా ఆత్మను కోల్పోయింది. బీఆర్ఎస్ ఆత్మ కోల్పోయినందుకే తెలంగాణ రాష్ట్ర సేన వచ్చింది. నాటి టీఆర్ఎస్ కోసం నా రక్తం, చెమట, సమయం ధారపోశా. పార్టీ బలోపేతం కోసం పని చేశా. ఆనాటి కేసీఆర్ వేరు.. ఇప్పటి కేసీఆర్ వేరు. చేనేత కార్మికులు చనిపోతుంటే.. ఆనాటి కేసీఆర్ భిక్షాటన చేశారు. ఇవాల్టి కేసీఆర్ మారిన మనిషి.. మర మనిషి.. మన మనిషి కాదు. ఎక్కడ చిన్న కష్టం వచ్చినా ఆ సార్ రారు.. ఎందుకంటే ఆయన మారిన మనిషి. గుంటనక్కలు, తోడేళ్ల చేతిలో కేసీఆర్ ఖైదీ అయ్యారు. పంజాబ్, గుజరాత్, బిహార్ వెళ్లి జాతీయ పార్టీ పెట్టాలని చూశారు. కేంద్రంతో గొడవ పెట్టుకోకుండా ఉండి ఉంటే పాలమూరు పూర్తయ్యేది. నేను ఎన్ని మాట్లాడినా బీఆర్ఎస్ నేతలు బయటకు వచ్చి జవాబివ్వట్లేదు. సమాధానం చెప్పకపోతే.. ప్రజలే బయటకు లాగి జవాబు చెప్పేలా చేస్తారని కూడా చిన్న హెచ్చరిక చేశారు. తెలంగాణలోని 3.5 కోట్ల మందికి అమ్మగా పరిణతి చెందాలనుకుంటున్నా.

# అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ పాలనలో అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తూ ముందుకు వెళ్తున్నామని రెవెన్యూ మంత్రి పొంగులేటి తెలిపారు. గత ప్రభుత్వం ప్రారంభించిన పథకాలతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూడా ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్షం చేస్తున్న అసత్య ఆరోపణలను లెక్కచేయకుండా, పేదవాడే ఎజెండాగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వివరించారు. భూములకు సంబంధించిన సమస్యలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పొంగులేటి తెలిపారు. వచ్చే 50 రోజుల్లో సాదాబైనామా అంశాల్లో న్యాయమైన సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే ఇందిరమ్మ ఇళ్లు, రెవెన్యూ అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, హసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం నుండి క్షేత్రస్థాయి సమీక్షలకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు హిమాయత్‌నగర్ లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఉదయం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మధ్యాహ్నం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సంబంధించి ఇటువంటి సమావేశాలను దశలవారీగా నిర్వహించనున్నారు. రాష్ట్రంలో తొలి విడతగా మూడున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు. సుమారు లక్షకు పైగా ఇళ్ళు గృహ ప్రవేశాలకు సిద్దమైన నేపథ్యంలో మంత్రి గారు నిర్వహించే ఈ సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పూర్తి, కేటాయింపు, మౌలిక వసతుల కల్పన వంటి విషయాలను కూడా చర్చించనున్నారు. అంతేగాక త్వరలో రెండవ విడత ఇళ్ల మంజూరుకు సంబంధించి కూడా ఈ సమావేశంలో చర్చించే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా భూ వివాదాలు, పట్టాదారు పాస్ పుస్తకాల జారీ, తాజాగా అమలు చేస్తున్న భూధార్ , సర్వేమ్యాప్‌ల వంటి కీలక రెవెన్యూ అంశాలపై జిల్లా అధికారులతో మంత్రి చర్చించనున్నారు.

## మహిళ విద్యా, ఉపాధి పై ప్రభుత్వం దృష్టి

-మొదటిపేజీ తరువాయి

మహిళల విద్య, ఉపాధిపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. మహిళల ఆర్థికాభివృద్ధికి క్రమశిక్షణ, లాభదాయక వ్యాపారాలపై దృష్టి పెట్టాలని సూచించారు. టీనేజ్ బాలికల కోసం స్నేహా సమ్మర్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. లైఫ్ స్కిల్స్, భద్రత, సైకిల్ ట్రైనింగ్ కార్యక్రమాలు చేపడుతామని.. ఈ కార్యక్రమాలను బాలికలంతా సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క దిశానిర్దేశర చేశారు. త్వరలో మహిళా సంఘ సభ్యుల ఎడ్యుకేషన్ ప్రొఫైల్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. మహిళల విద్యార్హతలను గుర్తించి ఉన్నత విద్య అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. శనివారం బీఆర్‌కే భవన్‌లో సెర్ఫ్ డైరెక్టర్లు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులతో మంత్రి సీతక్క సమీక్షా సమావేశం నిర్వహించారు. మహిళా సంఘ భవనాల నిర్మాణం, 'అమ్మకు అక్షరమాల', సెర్ఫ్ కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు.

## అజారుద్దీన్, కోదండ రామ్‌లకు ఊరట

-మొదటిపేజీ తరువాయి

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం ప్రతిపాదించిన అజారుద్దీన్, కోదండరాం అభ్యర్థిత్వాలకు లైన్ క్లియర్ అయ్యింది. వారిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదిస్తూ గవర్నర్ శివప్రతాప్ శుక్లా సంతకం చేశారు. దీనిపై త్వరలో గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై గత మూడేళ్లుగా వివాదం కొనసాగుతోంది. ఈ నెల 30 లోగా ఎమ్మెల్సీ కాకపోతే అజారుద్దీన్ మంత్రి పదవి కోల్పోనున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను త్వరగా పరిశీలించాలని గవర్నర్‌ను ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ నేపథ్యంలో రాష్ట్రమంత్రి వర్గం ప్రతిపాదించిన పేర్లను ఆమోదిస్తూ గవర్నర్ తాజాగా సంతకాలు చేశారు. దీంతో ఈ ఇద్దరు ఇక ఎమ్మెల్సీలుగా కొనసాగనున్నారు.

# ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో 17 లక్షల ఇండ్లు

# నిర్మించాలనేధే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం





-6గ్యారంటీల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఒకటి
-నరసాపూర్ లో నియోజకవర్గంలో 3500 ఇండ్లు
-నూతనంగా నిర్మించిన రెండు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలూ
-మంత్రి వివేక్ వెంకటస్వామి

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 25 ఏప్రిల్

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 6 గ్యారంటీల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఒకటని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. ఈ సందర్భంగా నర్సాపూర్ మున్సిపాలిటీలో నూతనంగా నిర్మించిన రెండు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలను లబ్ధిదారులతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఇందిరాగాంధీ ఆ రోజుల్లో పేద ప్రజలకు గరీబి హటావో అనే నినాదంతో అసైన్డ్ భూములు, ఇందిరమ్మ ఇల్లు నిర్మించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం 2009లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని చెప్పి లబ్ధిదారులకు లక్ష రూపాయలు ఇవ్వడం జరిగింది. మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. గత బిఆర్ఎస్ పార్టీ నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి 10 సంవత్సరాలు మోసం చేసింది అన్నారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో ఒక గ్యారెంటీ ఇందిరమ్మ ఇల్లు కట్టించాలని చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుందన్నారు. అందులో భాగంగాఈరోజు నరసాపూర్ లో నియోజకవర్గంలో 3500 ఇండ్లు కట్టుకోవడం జరుగుతుంది అన్నారు. ఈ సందర్భంగా 192 ఇండ్ల నిర్మాణం జరుగుతోంది అన్నారు.. 100 ఇందిరమ్మ ఇండ్లు రెడీ ఉన్నాయి. త్వరలో అన్నీ కూడా ప్రారంభిస్తామన్నారు. మొదటి దపాలో ఇందిరమ్మ ఇల్లు రానివారికి వచ్చే సంవత్సరంలో ఇంకొక 2,500 ఇండ్లు మంజూరు చేస్తామన్నరు. అర్హులైన పేదలందరికీ ఈ ఇండ్లు వచ్చేలా చూస్తామాన్నారు. అందరూ ఓపిక పట్టలన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే స్తోమత లేనటువంటి అర్హులకు కాంగ్రెస్ కార్యకర్తలు సహాయం చేసి ఇందిరమ్మ ఇల్లు కట్టించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఐదు సంవత్సరాల వ్యవధిలో రాష్ట్రంలో 17 లక్షల ఇండ్లు నిర్మించాలని రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారనిదానికి అందరు దీనికి సహకరించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో నర్సాపూర్ నియోజకవర్గంలో 100 శాతం అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు. 600 స్క్వేర్ ఫీట్స్ కన్నా తక్కువ స్థలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలన్నారు. దింతో దానికి సంబంధించిన బిల్లు కూడా వెంటనే జనరేట్ అవుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల సరిగ్గా రాని విషయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెండు రోజుల్లో కలెక్టర్ తో రివ్యూ మీటింగ్ పెట్టడం జరుగుతుందని. దానికి సంబంధించిన పూర్తి వివరాలు దగ్గర పెట్టుకొని పూర్తి సమాచారం ఇవ్వాలని సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి ,జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ , మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ రాజ యాదవ్, గ్రంధాలయ చైర్మన్ చిలెమల సుహాసినిరెడ్డి, మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజి రెడ్డి ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజల శ్రేయస్సే ప్రభుత్వ ప్రధాన లక్ష్యము రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి ఫలాలు







-ప్రజాప్రతినిధులు సేవాభావంతో పనిచేయాలి
-నర్సాపూర్ మున్సిపాలిటీ నగరాభివృద్ధికి అభివృద్ధికి రూ.15కోట్లు
-నారాయణపూర్ గ్రామాల్లో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి
-తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర మంత్రిత్వ శాఖల మంత్రివర్యులు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 25 ఏప్రిల్

నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర మంత్రిత్వ శాఖల మరియు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి శనివారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి ,జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ , మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ రాజ యాదవ్ , గ్రంధాలయ చైర్మన్ చిలె మల సుహాసినిరెడ్డి, మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజి రెడ్డి ప్రజా ప్రతినిధులతో కలిసి, మంత్రి పాల్గొన్నారు మొదటిగా నగర అభివృద్ధి పథకం కింద నర్సాపూర్ మున్సిపాలిటీ లో 15 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మ రెడ్డి తో మెదక్ కలెక్టర్ ప్రతిమ సింగ్ తో కలిసి మంత్రి వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. పర్యటనలో భాగంగా నారాయణపూర్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమ సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా బడిబాట కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నర్సాపూర్ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేసి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు సూచించారు. మున్సిపాలిటీ నగరాభివృద్ధికి రూ. 15 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజల శ్రేయస్సే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రాజకీయాలకు అతీతంగా అందరికీ సమానంగా అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేయాలని సూచించారు. వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్, కౌన్సిలర్లు ప్రతిరోజూ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలతో నిత్యం ఉంటూ ఉదయం, సాయంత్రం సమయం కేటాయిస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వం నిరంతరం ప్రజల కోసం పని చేస్తుందని, ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యతగా ప్రజలకు సేవ చేయాలని మంత్రి కోరారు. కొత్తగా ఎన్నికైన సభ్యులు అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందించే విధంగా విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. .ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఉచితంగా అందిస్తున్నామని నమోదు పెంచుకోవాలని ఆ దిశలో జరిగే బడిబాట కార్యమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దారులు, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మే డే వారోత్సవాలు జయప్రదం చేయండి




-4 లేబర్ కోర్డ్ లు రద్దు చెయ్యాల
-పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు ఉద్యమం
-సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 25 ఏప్రిల్

చికాగో నగరంలో కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాపాడునేందుకు మే డే స్ఫూర్తితో పోరాటలకు కార్మికులు సిద్ధం కావాలని CITU రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. మే 1 నుండి 7 వరకు జరిగే మే డే వారోత్సవాలను నిర్వహించాలని రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పిలుపునిచ్చారు. శనివారం మెదక్ కేవల్ కిషన్ భవనంలో సీఐటీయూ జిల్లా విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షులు బి బాలమణి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై ఆయన మాట్లాడుతూ కార్మికుల ప్రాణత్యాగాలతో పోరాడి సాధించుకున్న పనిగంటలను పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేసిందని అన్నారు.కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కొడ్స్ ఏప్రిల్ నుండి అమలు చేస్తుందని అన్నారు.లేబర్ కొడ్స్ అమలు చేయడం అంటే కార్మికుల హక్కులను పెట్టుబడిదారులకు కట్టబెట్టడమే అవుతుందని అన్నారు. బ్రిటిష్ కాలంనుండే కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 రకాల కార్మిక చట్టాలను తొలగించడం సిగ్గుచేటు అన్నారు. దేశం మొత్తం కరోనా తో అతలాకుతలం అవుతుంటే దూర్మార్గంగా బీజేపీ కేంద్ర ప్రభుత్వం 2019, 2020 లో 4 లేబర్ కోర్డు లు తీసుకురావడం దేనికి సాంకేతమని ప్రశ్నించారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో సంపనులు పెరిగారని, నిరంతరం కాష్టపడుతున్న కార్మికులు రోడ్డున పడే దుస్థితి ఏర్పడిందని గుర్తుచేసారు. మే డే స్ఫూర్తితో దేశంలో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో NPRD రాష్ట్ర కార్యదర్శి M. అడివయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి బాలమణి, ఏ. మల్లేశం, కోశాధికారి కి. నర్సమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, నాయకులు గౌరయ్య, సంతోష్, బాబు, మల్లేశం, రూప్లి, శ్యామల, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## జనగణనపై షార్ట్ ఫిలిం చిత్రీకరణ



పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 25:(తెలంగాణ పత్రిక)

త్వరలో జరగబోయే జనగణన పై ప్రజలకు అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో మండల కేంద్రమైన పాపన్నపేటలో షార్ట్ ఫిలిం చిత్రీకరించారు. ఈ కార్యక్రమానికి పాపన్నపేట తెలుగు ఉపాధ్యాయులు అంజాగౌడ్ దర్శకత్వం వహించగా వివిధ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో చిత్రీకరించారు. ముఖ్యంగా జనగణన లో తమ వివరాలు అందిస్తే, ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల పథకాల నుండి తమ పేర్లు ఎక్కడ తొలగిస్తారో అన్న అపోహ నుండి ప్రజలను దూరం చేయాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చిత్రీకరించారు, కెమెరామెన్ గా శ్రీకాంత్ ,ఎడిటర్ గా సంకీర్తన్ వ్యవహరించారు. అంతేకాకుండా జనగణన పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి, జన గణన కోసం తమ ఇండ్లకు వచ్చి ఎన్యూమరేటర్లకు సహకరించాల్సిందిగా వారు సూచించారు. ఫీల్డ్ ట్రైనర్లు శ్రీనివాస్ రెడ్డి , రమణ ,భట్టు నాగరాజు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు బాలరాజు ,పంతుల రాజు, భూషణం, కే వి ఆర్ నాయుడు, దుర్గా ప్రసాద్ ,బాల మల్లేష్ , ఎల్లం, మంగ నర్సింలు , వీరేశం, సాయి సిరి, దత్తు రెడ్డి ,వేణు, సంతోష్ ,మోహన్ రావు, సుమలత, శ్రావణి, కరుణ తదితరు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన అడువాల జ్యోతి లక్ష్మణ్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 25

జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన గడ్డం నారాయణ రెడ్డికి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పొన్నాల గార్డెన్స్‌లో జరిగిన ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆమె హాజరై, నూతన చైర్మన్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం నారాయణ రెడ్డి గారు నిరంతరం కృషి చేస్తారని, వారి నాయకత్వంలో జగిత్యాల మార్కెట్ కమిటీ మరింత అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, డీసీసీ అధ్యక్షుడు గాజెంగి నందయ్య, జిల్లా గ్రంథాలయం చైర్మన్ దినేష్,తదితర ప్రముఖుల సమక్షంలో ఈ కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా సాగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త మోహన్, బండ శంకర్, దామోదర్ రావు, నక్కల రవీందర్ రెడ్డి, చంద్రశేఖర్ గౌడ్, గిరి నాగభూషణం, కౌన్సిలర్లు, పెద్ద సంఖ్యలో రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ డిఎంహెచ్ఓ



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 25

టీబీ ముక్త్ భారత్ అభియాన్ 2.0 కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా నూకపల్లిలోని ఇటుక బట్టి కార్మికులకు, ప్రజలకు వైద్య శిబిరము నిర్వహించారు.ఇటుక బట్టి కార్మికులకు, ప్రజలకు స్పుటం కప్పులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు జగిత్యాల జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ అందజేశారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉప వైద్యాధికారి డా ఎన్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, క్షయ వ్యాధి బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సలహాలను సూచించారు. రెండు వారాలకు మించి దగ్గు,రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం, తెమడలో రక్తం పడటం, చాతిలో పట్టేసినట్టు ఉండడం ఇలాంటి లక్షణాలు ఉన్నప్పుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి విచ్చేసి తగు పరీక్షలు చేయించుకొని మందులు వాడాల్సిందిగా సూచించారు. వైద్య శిబిరంలో వైద్యాధికారులు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ ట్యాంకును సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలు



**మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 25:(తెలంగాణ పత్రిక):-**

మిర్యాలగూడ పట్టణంలో మిషన్ భగీరథ ట్యాంక్‌ను మిర్యాలగూడ మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ సందర్శించి తాగునీటి సరఫరా వ్యవస్థను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం మున్సిపల్ డి.ఈ., వాటర్ టెక్నికల్ టీమ్‌తో కలిసి నీటి శుద్ధి ఫిల్టర్ యంత్రాంగాన్ని తనిఖీ చేసారు. ప్రజలకు అందిస్తున్న తాగునీటి నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ సందర్శనలో 38వ వార్డు కౌన్సిలర్ ఇంద్రకుమార్, 35వ వార్డు కౌన్సిలర్ సోము సుందర్ పాల్గొన్నారు. అలాగే నీటి సరైన ప్రవాహం, శుద్ధి ప్రక్రియ సక్రమంగా జరుగుతున్న విధానం, తాగునీటి పి ఎచ్ స్థాయి వంటి అంశాలను పరిశీలించి, ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మరియు నాణ్యమైన తాగునీరు అందేలా అధికారులకు తగిన సూచనలు చేశారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా తాగునీటి విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, సేవల్లో మరింత మెరుగుదల తీసుకురావాలని చైర్‌పర్సన్ అధికారులను ఆదేశించారు.

## ఆర్టీసీ కార్మికులకు 11శాతం జీతం పెంచటం పట్ల హర్షం వ్యక్తం భాస్కరరావు తిప్పన



**మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 25:(తెలంగాణ పత్రిక):-**

మిర్యాలగూడ, రెడ్డికాలనీ బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లో తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులకు 11శాతం జీత పెంపు ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మిర్యాలగూడ ఆర్టీసీ కార్మికులు రెడ్డి కాలనీలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మరియు తిప్పన విజయసింహ రెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు ఆయనకు స్వీట్లు అందజేసి సత్కరించారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రతిపక్ష పార్టీ హోదాలో ప్రభుత్వ దృష్టికి వెళ్లేటట్టు నిరసన ద్వారా అట్టి అంశాన్ని తీసుకెళ్లడంలో భాస్కర్ రావు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తూ, వారి న్యాయమైన డిమాండ్ల సాధనలో ముందుండి పోరాటం చేస్తున్న నాయకుడిగా అభివర్ణించారు. ఈ సందర్భంగా నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల కష్టాలు ప్రభుత్వం గుర్తించి జీత పెంపు నిర్ణయం తీసుకోవడం కార్మికుల అభున్నతికి కీలకం అన్నారు. భవిష్యత్తులో కూడా కార్మికుల హక్కుల పరిరక్షణకు తాను కట్టుబడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జనగణన విధులను పారదర్శకంగా నిర్వహించాలి..

**-అడిషనల్ డిస్టిక్ సెన్సెస్ ఆఫీసర్ వెల్ది కిషన్ రావు**



**వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 25 ( తెలంగాణ పత్రిక).**

సెన్సెస్ 2027 లో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహించే జనగణన కార్యక్రమంలో భాగంగా వీణవంక మండలం చల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని అడిషనల్ డిస్టిక్ సెన్సెస్ ఆఫీసర్ వెల్ది కిషన్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జన గణన ప్రక్రియలో భాగస్వాములైన ఎన్యూమరేటర్లు సూపర్వైజర్లు పారదర్శకంగా విధులను నిర్వహించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే పలు ప్రభుత్వ పథకాలకు ఈ డాటా ఉపయోగపడుతుందని ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని తెలియజేశారు. ఈసారి జన గణన పూర్తిగా డిజిటల్ మోడ్ లో నిర్వహించబడుతుందని అన్ని వివరాలు మొబైల్ లోనే సేకరింపబడతాయని తెలిపారు. రేపటినుండి సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమం ప్రారంభపడుతుందని ఇందులో ప్రజలు స్వచ్ఛందంగా తమ వివరాలు నమోదు చేసుకుంటే వారికి ఒక ఐడి కేటాయింపబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీణవంక తహశీల్దార్ రాజమల్లు, ఫీల్డ్ ట్రైనర్లు కరుణాకర్ రెడ్డి, బాలాజీ, రెవెన్యూ సిబ్బంది ఏ ఎస్ఓ రమేష్, ఖాసీం, సుధాకర్ రెడ్డి ఎన్యుమరేటర్లు సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో గ్రామ బొడ్రాయి ప్రతిష్టాపన ఆధ్యాత్మిక ఉత్సాహంలో గ్రామం





**రంగారెడ్డిజిల్లా,శేరిలింగంపల్లిఏప్రిల్ 25,(తెలంగాణ పత్రిక)**

ఆధ్యాత్మిక శక్తి కేంద్రంగా గ్రామ బొడ్రాయి ఐక్యతకు ప్రతీకగా మారుతున్న పండుగ లింగంపల్లి డివిజన్ పరిధిలోని శేరిలింగంపల్లి గ్రామంలో గ్రామ బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడింది. గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎల్లేష్, డివిజన్ అధ్యక్షుడు కిషోర్, ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథులుగా బీజేపీ ప్రముఖులు ఈటెల రాజేందర్, కొండా విశ్వేశ్వరరెడ్డి, అలాగే శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ మారబోయిన రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారబోయిన రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ బొడ్రాయి గ్రామానికి ఆధ్యాత్మిక శక్తి కేంద్రంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇది గ్రామ ప్రజలను అంటువ్యాధులు, దుష్ట శక్తుల నుండి రక్షిస్తూ సుఖశాంతులను ప్రసాదించే పవిత్ర స్థలమని ఆయన తెలిపారు. గ్రామ బొడ్రాయి పండుగ గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. శేరిలింగంపల్లి గ్రామంలో ఇలాంటి పవిత్ర ప్రతిష్టాపన జరగడం సంతోషకరమని, ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం దక్కడం తన అదృష్టమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, కొండా విశ్వేశ్వరరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కిషోర్ కుమార్, సాయి విజయ్, సోమయ్య యాదవ్, లింగం శ్రీనివాసు, రవి, కృష్ణ యాదవ్ తదితరులు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆధ్యాత్మికత, సంప్రదాయం, సామూహిక ఐక్యత కలిసి శేరిలింగంపల్లి గ్రామ బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఒక ప్రత్యేక సందర్భంగా మార్చాయి. గ్రామ సంస్కృతిని నిలబెట్టే ఇలాంటి వేడుకలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు..

## వీణవంక వెంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలకు రూ 50 వేల ఆర్థిక విరాళం

**-యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి..**

**వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 25 ( తెలంగాణ పత్రిక).**



వీణవంక గ్రామంలో వెయ్యేండ్ల చరిత్ర కలిగిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వీణవంక పున్నమి జాతర బ్రహ్మోత్సవాలు ఈ సంవత్సరం కూడా వైభవంగా జరగనున్నాయి. స్వగ్రామంలో వెంకటేశ్వర బ్రహ్మోత్సవాల నిర్వహణకు యుఫ్ టీవీ సీఈఓ ఉదయ నందన్ రెడ్డి అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నప్పటికీ తమ స్వగ్రామ దైవాన్ని మరువకుండా తన అనుచరుల చేత రూ 50,000/- (యాభై వేల రూపాయలు) విరాళంగా దేవాలయం అర్చకులు సతీష్ కుమార ఆచార్య కి అందజేయడం జరిగింది. అంతేకాదు, దీర్ఘకాలంగా శిథిలావస్థలో ఉన్న ఆలయ కోనేరు పునరుద్ధరణకై తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ తో స్వయంగా మాట్లాడి నిధుల మంజూరు కొరకు ఉదయ నందన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు. వీణవంక ఆలయ వైభవాన్ని పునరుద్ధరించే దిశగా వారు వేస్తున్న ప్రతి అడుగు గ్రామస్తులకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోంది. నేటి ఆధునిక యుగంలో చాలామంది తమ మూలాలను మరచిపోతున్న తరుణంలో, ఉదయ నందన్ రెడ్డి మన పూర్వీకుల ఆచారాలను, దేవాలయాల సంరక్షణను, మన సంస్కృతి సాంప్రదాయాలను పునర్జీవింపజేసే దిశగా అర్థవంతమైన అడుగులు వేస్తున్నారు. పాడి ఉదయ్ రెడ్డి స్ఫూర్తిదాయక సేవాభావంతో మన గ్రామంలోని ప్రతి ఒక్కరూ స్వామి సేవలో భాగస్వాములై వెయ్యేండ్ల చరిత్ర కలిగిన మన స్వామి బ్రహ్మోత్సవాలను మరింత వైభవంగా నిర్వహించుకోవడానికి గ్రామస్తులందరూ సహాయ సహకారాలు అందించాలని ఉదయ్ నందన్ రెడ్డి కోరారు..ఈ కార్యక్రమం లో వీణవంక మాజీ జడ్పీటీసీ దసారపు ప్రభాకర్, ఆలయ అర్చకులు సతీష్ కుమార ఆచార్య, సముద్రాల బిక్షపతి, సమిండ్ల చిట్టి, తాళ్లపెల్లి కుమారస్వామి, వేణు తిరుపతి, మల్లయ్య,దాసారపు వంశీకృష్ణ, తోట్ల రాకేష్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నమస్తే ఆయుష్మాన్ భారత్ బీమా కార్డులు పంపిణి





**చండూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25**

ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన ఏబీపీఎంజయ్ పథకము ద్వారా వేస్ట్ చెత్తను సేకరించే వారు, మరియు సెప్టిక్ ట్యాంకులు శుభ్రపరిచే కార్మికులకు చండూరు మున్సిపాలిటీ పరిధిలో ఏడుగురు కార్మికులకు 5 లక్షల విలువగల కార్డును అందజేయడం జరిగింది ఈ కార్యక్రమములో భాగంగా మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం మాట్లాడుతూ నమస్తే పథక ఉద్దేశాన్ని తెలియజేయడమైంది. అలాగే 5 లక్షల వరకు ప్రభుత్వం సూచించిన వైద్యశాలల్లో ట్రీట్ మెంట్ అవకాశం ఉన్నదని చెప్పడం జరిగింది. చైర్ పర్సన్ డా. కోడి శ్రీనివాసులు, మాట్లాడుతూ కార్మికుల భద్రత, గౌరవం సుస్థిర జీవనోపాధిని పెంచడం మురుగు కాలువలు, సెప్టిక్ ట్యాంకుల శుభ్రతలో యంత్రాలను ఉపయోగించి మానవ ప్రమేయాన్ని తగ్గించడం, సున్నా మరణాల లక్ష్యాన్ని సాధించడం దీని ప్రధాన ఉద్దేశ్యంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమము మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం , వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, గౌరవ కౌన్సిల్ సభ్యులు తెలుకుంట్ల రాజకుమారి, బుషిపాక వాసు, సామసుజాత యాదవరెడ్డి, జెల్ల ధనమ్మశ్రీనివాసు, కొన్రెడ్డి మధు, కోడిసుష్మవెంకన్న, కటకం రమేష్ కో-ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళమారయ్య, షేక్ ఖలీల్, మొగుదాల సత్తమ్మ వెంకన్న , వార్డ్ ఆఫీసర్స్ జి. శ్రీరాములు, బి. సాయిరాం, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ ఎమ్. అరవింద్ రెడ్డి, బిల్ కల్లెక్టర్స్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యం పై విస్తృత అవగాహన సదస్సులు

**భిక్కనూరు ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)**




మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పలు కీలక అవగాహన కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి, ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా డాక్టర్ యేమీమ నేతృత్వంలో మండలంలోని అన్ని గ్రామాల్లో ఆరోగ్య అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు, ఈసందర్భంగా డాక్టర్ యేమీమ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాము, అదేవిధంగా దోమల పెరుగుదలను నివారించేందుకు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు, నేషనల్ ప్రోగ్రాం అండ్ క్లైమేట్ చేంజ్ అండ్ హ్యూమన్ హెల్త్ కార్యక్రమంలో భాగంగా వడదెబ్బ నివారణకు ప్రత్యేక దృష్టి సారించారు, ఉపాధి హామీ కూలీలకు ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తూ వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు, ఎన్.సి.బి.బి.డి.సి ప్రోగ్రాం క్రింద జ్వరం కేసులను గుర్తించి వారికి ఆర్.డి.టి పరీక్షలు నిర్వహిస్తున్నారు, మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులను త్వరగా గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందిస్తున్నట్లు వారు తెలిపారు, మరియు హెచ్.పి.వి వ్యాక్సినేషన్ కార్యక్రమం కూడా కొనసాగుతుంది 14 సంవత్సరాలు పూర్తి చేసి 15 సంవత్సరాలు నిండని బాలికలకు తప్పనిసరిగా టీకాలను తీసుకొని ఆరోగ్యానికి కాపాడుకోవాలని ఈసందర్భంగా తెలిపారు,ఈ క్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, సిబ్బంది సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వానాకాలం సాగు పట్ల అవగాహన





-చౌళ్ళపల్లి గ్రామాన్ని మూడేళ్లపాటు దత్తత
-విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ విజయభాస్కర్

ఆత్మకూర్ :ఏప్రిల్ 25, (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండలం చౌళ్ళపల్లి గ్రామంలో శనివారం తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, వరంగల్ , ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, వరంగల్ శాస్త్రవేత్తల బృందం సంయుక్తంగా వానాకాలం సాగుకు సమాయత్తం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దత్తత గ్రామం కార్యక్రమంలో భాగంగా చౌళ్ళపల్లి గ్రామాన్ని మూడేళ్లపాటు దత్తత తీసుకుని, రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై శిక్షణ ఇవ్వడం, క్షేత్ర ప్రదర్శనలు నిర్వహించడం, పంటలలో చీడపీడల యాజమాన్యం వంటి అంశాలపై సమగ్ర ప్రణాళికను రూపొందించారు.ఈ కార్యక్రమంలో విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ మరియు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎ. విజయ భాస్కర్ మాట్లాడుతూ, తొలకరి వర్షాలను సద్వినియోగం చేసుకొని జీలుగు, జనుము, పెసర వంటి పచ్చి రొట్ట పంటలను సాగు చేయాలని సూచించారు. ఈ పంటలను పూత దశలో కలియదున్నుకోవడం ద్వారా భూసారం మెరుగుపడుతుందని వివరించారు. అలాగే రాబోయే వానాకాలానికి రైతులు పంటమార్పిడి పద్ధతులను అనుసరించడం, తగిన రకాల ఎంపిక, చీడపీడల నియంత్రణ చర్యలు చేపట్టడం, భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం చేయడం ఎంతో అవసరమని తెలిపారు. భూసార పరీక్ష కోసం మట్టి నమూనాలు సరిగ్గా ఎలా సేకరించాలి అనే అంశంపై రైతులకు ప్రాక్టికల్ అవగాహన కల్పించారు. విత్తన శుద్ధి ప్రాధాన్యతను వివరించిన ఆయన, ఈ విధానంతో పంట మొదటి దశలో వచ్చే చీడపీడలను సమర్థవంతంగా నియంత్రించవచ్చని చెప్పారు. ఇంకా డాక్టర్ బి. వెంకట రాజ్ కుమార్ మాట్లాడుతూ పత్తి, మొక్కజొన్న మరియు కూరగాయల పంటల్లో ఎరువుల యాజమాన్యం, సమయానుకూలంగా ఎరువుల వినియోగం వంటి అంశాలను వివరించారు. దత్తత గ్రామం కార్యక్రమంలో భాగంగా రైతులకు వేపనూనె, ట్రైకోడెర్మా వీరిడే, సుడోమోనాస్ వంటి జీవసార ఉత్పత్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ రాజేశ్వర రావు, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీమతి ప్రవళిక, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీ సతీష్, అభ్యుదయ రైతులు మరియు రావేప్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దమల్లారెడ్డి చెరువులో మహిళ మృతదేహం లభ్యం





-మృతురాలు గ్రామవాసి దూడ ఎల్లవ్వగా గుర్తింపు

భిక్కనూరు ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండల పరిధిలోని పెద్దమల్లారెడ్డి గ్రామ చెరువులో శనివారం ఒక మహిళ మృతదేహం లభ్యమవ్వడం స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..ఘటన వివరాలలోకి వెళితే గ్రామ చెరువు వైపు వెళ్తున్న ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పట్లూరి కొండల్ రెడ్డికి నీటిపై మృతదేహం తేలుతూ కనిపించింది. ఆయన వెంటనే అప్రమత్తమై గ్రామ పాలకవర్గానికి, భిక్కనూరు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని చెరువులో నుండి బయటకు తీయించారు. స్థానికులు సేకరించిన సమాచారం మేరకు మృతురాలిని అదే గ్రామానికి చెందిన దూడ ఎల్లవ్వ (55) గా గుర్తించారు. ఆమె మృతికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో పెద్దమల్లారెడ్డి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# మిర్యాలగూడ లో ఘనంగా చిరా కిడ్స్' డే కేర్ బ్రోచర్ ఆవిష్కరణ





-కేవీఆర్ విద్యాసంస్థల సమ్మర్ క్యాంప్ ప్రారంభం

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 25:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలో స్థానిక కృష్ణా కాలనీలోని కేవీఆర్ విద్యాసంస్థల కెవిఆర్ ఐఐటీ అకాడమీ & ట్యూషన్ పాయింట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ప్రొఫెషనల్ బేబీ సిట్టింగ్ & డే కేర్ సెంటర్ చిరా కిడ్స్ బ్రోచర్‌ను శనివారం ఘనంగా ఆవిష్కరించారు. దీనితో పాటే విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వేసవి ప్రత్యేక శిక్షణా శిబిరాన్ని సమ్మర్ స్పెషల్ క్యాంపు 2026 లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు విచ్చేసి బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు డే కేర్ సదుపాయాలను అందించడానికి కేవీఆర్ సంస్థ ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథి, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయ సింహ రెడ్డి అలాగే హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ పాల్గొని యాజమాన్యానికి మరియు విద్యార్థులకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కాతోజు వినోద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా ఏసీ క్యాంపస్, కృత్యాధార అభ్యసన యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్, డ్యాన్స్ మరియు కరాటే క్లాసులతో ఈ డే కేర్ సెంటర్‌ను త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, నేటి నుండి ప్రారంభమైన సమ్మర్ స్పెషల్ క్యాంప్‌లో విద్యార్థులకు వేదిక్ మ్యాథ్స్, స్పోకెన్ ఇంగ్లీష్, మరియు ఐఐటీ ఫౌండేషన్ వంటి కోర్సుల్లో ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రస్తుతం అడ్మిషన్లు కొనసాగుతున్నాయని, ఆసక్తి గల తల్లిదండ్రులు మరిన్ని వివరాలకు 7337362875 నంబర్‌ను సంప్రదించాలని యాజమాన్యం కోరింది.

# అష్ట లో టీబీ ముక్త్ అభియాన్ కార్యక్రమం

ముధోల్:25ఏప్రిల్(తెలంగాణ పత్రిక)

మండలంలోని అష్ట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో ప్రజా పాలన- పల్లె ప్రగతి ప్రణాళిక 99 డేస్ లో భాగంగా శనివారం టీబీ ముక్త్ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా టీబీ సూపర్వైజర్ లాలయ్య మాట్లాడుతూ..టీబీ వ్యాధి పూర్తిస్థాయి నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా వైద్య పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేస్తుందన్నారు. జ్వరాలు, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, చెమటలు పట్టడం, గొంతు భాగంలో గడ్డలు ఏర్పడడం తదితర లక్షణాలు ఉంటాయన్నారు. దీంతో 79 మందిని ఎక్స్ రేలను తీసి వ్యాధి సోకినట్లయితే టీబీ నిర్ధారణ పరీక్షలకు పంపినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావుల లావణ్య- శ్రీనివాస్, ఉప సర్పంచ్ సుర్గుల సావిత్ర,మాజీ ఎంపీటీసీ సుర్గుల సునీత, గ్రామపంచాయతీ సెక్రటరీ గంగాధర్, ఎక్స్ రే టెక్నీషియన్ ముఖీద్, ఆశ కార్యకర్తలు లలిత, లక్ష్మీ తో పాటు తదితరులున్నారు.



## శ్రీ సీతారామాంజనేయ దేవాలయానికి 6 వేల విలువ గల గంట అందజేత..

-పైడా వనిత -శ్రీనివాస్ దంపతులు..



వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 25( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం మల్లారెడ్డి పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నటువంటి,శ్రీ సీతారామాంజనేయ దేవాలయానికి తన వంతు ఆర్థిక సహాయంగా 6,000 రూపాయల విలువ గల ఒక గంట పైడ వనిత- శ్రీనివాస్ దంపతులు, మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమం లో పల్లెర్ల కిరణ్, పల్లెర్ల కరుణాకర్, గంధం సారయ్య, గంధం బాలస్వామి, పల్లెర్ల లలిత, గంధం మంగమ్మ, కర్రే లక్ష్మి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్రూమ్ ఇండ్ల మరమ్మత్తు పనులు వేగవంతం చేయండి.. ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 25:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలో డబుల్ బెడ్రూమ్స్ ఇళ్ల మరమ్మత్తు పనులను పర్యవేక్షించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ మున్సిపాలిటీ, ఆర్‌డబి మరియు ఎలక్ట్రిసిటీ, అధికారులతో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూంలు కట్టించి నాణ్యత లోపంతో ఎవరికి ఇవ్వకుండా ప్రజాధనాన్ని మొత్తం వృధా చేసిందని అన్నారు. అతి త్వరలో లబ్దిదారులకు ఇళ్లను పంపిణీ చేయడం జరుగుతుంది అని అన్నారు. కావున పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలి అని అదేశించారు. రోడ్లు, త్రాగునీరు, ఎలక్ట్రిసిటీ లాంటి అన్ని మౌలిక సదుపాయాలను కల్పించే విధంగా పనులు పూర్తిచేయాలి అని సూచించారు. పనులను అధికారులు ప్రతిరోజు పర్యవేక్షిస్తూ పనులు త్వరగా పూర్తిచేసేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మున్సిపల్ కమిషనర్, ఆర్‌డబి అధికారులు, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా రాగిరెడ్డి మంగారెడ్డి ఎన్నిక


మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 25:(తెలంగాణ పత్రిక):-



కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 23, 24, 25 తేదీల్లో ఘనంగా నిర్వహించిన రైతు సంఘం రాష్ట్ర మహాసభల్లో మిర్యాలగూడ మండలం రాయిని పాలెం గ్రామానికి చెందిన రైతు సంఘం నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నిక కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. రైతు హక్కుల కోసం ఎప్పటికప్పుడు పోరాట పంథాను కొనసాగిస్తున్న మంగారెడ్డి ఎన్నిక రైతు ఉద్యమానికి మరింత బలం చేకూర్చనుందని స్థానిక రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రామీణ స్థాయిలో సమస్యలను గుర్తించి, రైతుల సంక్షేమం కోసం కృషి చేసిన ఆయనకు ఈ బాధ్యత రావడం గర్వకారణంగా పేర్కొన్నారు. ఈ ఎన్నికలకు సహకరించిన జాతీయ నాయకులు జులకంటి రంగారెడ్డి కి అలాగే రాష్ట్ర కమిటీ కి, నల్గొండ జిల్లా కమిటీ కి మంగారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రైతు సమస్యల పరిష్కారం కోసం మరింత శక్తివంతంగా పని చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. రైతు సంఘం బలోపేతానికి, రైతుల సంక్షేమానికి కట్టుబడి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

### రాజన్న కోడెల గోశాలకు.. పశుగ్రాసం అందజేసిన ఏఎస్ఐ దేవేందర్ రెడ్డి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25



ప్రముఖ పుణ్యక్షేత్రం, దక్షిణ కాశీగా, ప్రసిద్ధి చెందిన.. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని, కోడెల గోశాలకు.. గంభీరావుపేట పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐగా నిధులు నిర్వర్తిస్తున్న దేవేందర్ రెడ్డి 340 కట్టల పశుగ్రాసాన్ని.. రెండు డీసీఎంలు, ఒక ట్రాక్టర్ ద్వారా అందజేశారు. ముస్తాబాద్ మండలం, చికోడు గ్రామానికి చెందిన, దేవేందర్ రెడ్డి, తన వ్యవసాయ పొలంలోని.. పశుగ్రాసాన్ని రాజన్న ఆలయంలో ని గోశాలకు విరాళంగా అందించినట్లు పేర్కొన్నారు.

## జనాభా లెక్కల నమోదుపై అవగాహన సదస్సు



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25**

దేశ వ్యాప్తంగా చేపడుతున్న జనాగణన జనాభా లెక్కల నమోదుకు ప్రజలు సహకరించాలని అలాగే స్వీయ గణన ద్వారా మీ పూర్తి సమాచారాన్ని ఆన్లైన్ చేసుకోవాలని తహశీల్దార్ కోరారు. తహశీల్దార్ మారుతి రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ మన గ్రామం,మన రాష్ట్రం,మన దేశం,అభివృద్ధి చెందాలంటే ముందుగా జనాభా లెక్కల నమోదు కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావాలని అలా పూర్తి కావాలి అంటే ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండి జనగణనకు సహకరించాలని కోరారు దేశవ్యాప్తంగా చేపడుతున్న జనాభా లెక్కల నమోదుకు ప్రజలు సహాకరించాలన్నారు అలాగే స్వీయ గణన అనగా ఆన్లైన్ లో మీకు సంబందించిన పూర్తి వివరాలను అనే వెబ్సైట్ లో మిరే నమోదు చేసుకునే అవకాశం ఉందని అన్నారు ఆన్లైన్ లో జన గణన నమోదు చేసుకోవడం ద్వారా సమయం ఆదా అవుతుందని అన్నారు.మీ కుటుంబ వివరాలు ఫోన్ నెంబర్, జిల్లా,పట్టణం,గ్రామం,పిన్ కోడ్,వివరాలతో పాటు మీ ఇంటి వివరాలు,ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నంబర్ ఉపయోగించాలని అలాగే ఇంటి వద్ద లొకేషన్ ఆన్ చేసి అ స్థలంలో రెడ్ మార్క్ చేసిన అనంతరం సబ్మిట్ చేయాలని ఆ తర్వాత మీకు ఒక ఐడి నంబర్ వస్తుందని మీ ఇంటికి వచ్చే గణన అధికారికి ఎస్ఈ ఐడి చూపిస్తే అప్రూవ్ చేస్తారని అన్నారు.దేశ జనాభా లెక్కలు అంటే వట్టి లెక్కలు కావని మన అభివృద్ధి కి పునాది అన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ మారుతి రెడ్డి రెడ్డి ఎంపీడీవో రాజేందర్ ఎం పి ఓ సుధాకర్ ఎస్సై అనిల్ ఆర్ ఐ లు ప్రశాంత్ సత్యనారాయణ లతోపాటు మండలానికి చెందిన సర్పంచులు కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కమిటీని వెంటనే రద్దు చేయాలి

**-ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు ఇరిగి సందీప్**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల పరిషత్ అధికారికి ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు ఇరిగి సందీప్ ఇందిరమ్మ కమిటీని వెంటనే రద్దు చేయాలని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వినతి పత్రం అందించారు ఈసందర్భంగా సందీప్ మాట్లాడుతూ అవగాహన లేని ఇందిరమ్మ కమిటీని వెంటనే రద్దుచేసి క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల మంజూరిలో మాదిగ సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతుందని తెలిపారు ఇందిరమ్మ మొదటి విడతలో 107 ఇండ్లు మంజూరు అయితే అందులో అన్ని విధాలుగా అర్హత ఉన్నప్పటికీ ఒక్కటంటే ఒక్కటి కూడా మాదిగ సామాజిక వర్గానికి రాలేదని ఈ విషయంపై పలుమార్లు అధికారులను అడిగితే లిస్ట్ ఫైనల్ చేసేది ఇందిరమ్మ కమిటీ అని మాకు సంబంధం లేదు అని చెబుతున్నారు మా సామాజిక వర్గానికి 20 సంవత్సరాల నుండి ఇల్లు లేక శిథిలవస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్నారు గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ లో కూడా మాకు నిరాశ మిగిలింది ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన అని గొప్పలు చెప్పుకోవడం తప్ప నిరుపేద ప్రజలకు చేసింది ఏమీ లేదు ఏ ప్రతిపాదికన ఇందిరమ్మ కమిటీ వేశారు ఇప్పుడు ఉన్న ఇందిరమ్మ కమిటీ కి ఏమాత్రం అవగాహన లేదు సామాజిక న్యాయం పాటించడం లేదు కేవలం వారికి ముడుపులు అందించిన పేర్లు మాత్రమే లిస్టులో వస్తున్నాయి తక్షణమే ఇందిరమ్మ కమిటీని రద్దుచేసి స్థానిక వార్డు సభ్యులచే క్షేత్రస్థాయిలో పరిశీలించి నిజమైన అర్హులకు ఇల్లు మంజూరు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## హిందూ సమ్మేళన సమితి ఏర్పాటు

**భిక్కనూరు ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)**





మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన హిందూ సమ్మేళన సమితి నూతన కార్యవర్గాన్ని ఏకంగా ఏన్నుకున్నారు, హిందూ ధర్మ పరిరక్షణతో పాటు సేవా కార్యక్రమాలను గ్రామస్థాయిలో విస్తరించాలని లక్ష్యంతో ఈ కమిటీని ప్రముఖుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు, సమితి ముఖ్య సలహాదారులు పురం రాజమౌళి గుప్త ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, అధ్యక్షులు చల్లా లక్ష్మణ్, ఉపాధ్యక్షులు రెడ్డి గారి నరేందర్ రెడ్డి, గొల్ల రమేష్, ముదాం సంజీవ్, సామ భరత్ రెడ్డి, అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా లింగాల రాజబాబు గౌడ్, కార్యదర్శులు వడ్లూరు అశోక్,నాగర్తి భూమి రెడ్డి, పుట్ట నవీన్,కార్తీక్ రెడ్డి, కోశాధికారి పెద్ద లచ్చు గారి చంద్రశేఖర్, సహా కోశాధికారి బల్యాల వెంకట నరసింహులు బాధ్యతలు చేపట్టారు, ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు,స్థానిక ప్రజలు, ధార్మిక సంస్థల ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు, హిందూ సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు ధార్మిక కార్యక్రమాలను గ్రామస్థాయిలో విస్తరించేందుకు కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన సభ్యులు ఈసందర్భంగా తెలిపారు.

# ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**-దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు...**
**-మెదక్ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్**

**పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 25:(తెలంగాణ పత్రిక)**






ధాన్యం విక్రయాల లో అపోహలు నమ్మవద్దని రైతులు పండించిన పంట చివరిగింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రమైన పాపన్నపేట, కొత్తపల్లికుర్తివాడ, నాగసాన్ పల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ధాన్యం విక్రయ కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని చెప్పారు. ప్రతి రైతు ధైర్యంగా ఉండాలన్నారు. గత ప్రభుత్వ పాలనలో రైతులు ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు. ఇది ప్రజల ప్రభుత్వ మని పేర్కొన్నారు. రైతులుదళారు లను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం కొంపల్లి లో నిర్వహిస్తున్న గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ట కార్యక్రంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని పాడి పంటలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మొక్కుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట స్థానిక సర్పంచులు పావని నరేందర్గౌడ్, ఏసు, శ్రీధర్, పాపయ్య, నాయకులు మల్లప్ప, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, నరేందర్గౌడ్, మురళి, కిష్టయ్య, సంగమేష్, గౌస్, సతీష్, నాని, రాజశేఖర్, తో పాటు వివిధ గ్రామాల కార్యకర్తలు రైతులు తదితరులు ఉన్నారు.

# కొంపల్లిలో వైభవంగా గ్రామదేవతల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం







**-గ్రామదేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి.**
**-మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి.**

**పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 25:(తెలంగాణ పత్రిక)**

పాపన్నపేట్ మండల పరిధిలోని కొంపల్లి గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామ దేవతల విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శనివారం మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి. పాల్గొని గ్రామదేవతలు శ్రీ దుర్గాదేవి, పెద్దమ్మ తల్లి, గంగమ్మ దేవి, భూలక్ష్మి దేవి, నవగ్రహ, పోచమ్మ దేవి, నల్లపోచమ్మ దేవి, కాళికా దేవి, ఎల్లమ్మదేవి, లింగామయ్య కాటమయ్య దేవతల విగ్రహాల త్రయాహీనక యాగ ప్రతిష్ఠాపన పూజలు, హోమంలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామదేవతల ఆశీస్సులతో గ్రామాలు సుభిక్షంగా, శాంతి సమృద్ధులతో ఉండాలని ఆకాంక్షించారు. మన సంప్రదాయాలు, ఆచారాలు గ్రామీణ సంస్కృతికి ప్రతీకలని, గ్రామదేవతల పూజలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కొంపల్లి గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో ఈ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అమ్మవార్ల కటాక్షంతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జుకంటి పాపయ్య ఉప సర్పంచ్ పెంటయ్య, పాపన్నపేట మండల మాజీ సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు జగన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి నాయకులు తిరుపతి రెడ్డి, సోములు, వెంకటేశం, అంథోని బద్రి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణి స్త్రీలు బాలింతలు ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం





**-మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్**


**నర్సంపేట ఏప్రిల్ 25 తెలంగాణ పత్రిక**

నర్సంపేట పట్టణం పరిధిలోని నర్సంపేట-4 అంగన్వాడి కేంద్రంలో విద్యా సంవత్సరం పోషణ పక్వాడా ముగింపు సందర్భంగా..సిడిపిఓ మధురిమ అధ్యక్షతన నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే పోషక ఆహార ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీలు, బాలింత స్త్రీలు, వారి పిల్లలు ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో ఒక పూట భోజనంతోపాటు, పాలు, గుడ్లు అందిస్తున్నారని అన్నారు. దీనిని అందరూ సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని కోరారు..నర్సంపేట 4 అంగన్వాడి కేంద్రం అందరికీ ఆదర్శంగా పనిచేస్తుందని అభినందించారు. సిడిపిఓ మధురిమ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఆటపాటలు, విద్యను అందిస్తూ పాఠశాలకు సంసిద్ధులను చేస్తున్నాము అని అన్నారు..5 సంవత్సరాలు పూర్తయిన పిల్లలను పాఠశాలలో జాయిన్ చేయించుకుంటున్నాము అని తెలియజేశారు.. దానిలో భాగంగానే గ్రాడ్యుయేషన్ డే నిర్వహించుకోవడం జరిగింది అని తెలిపారు..స్థానిక కౌన్సిలర్ ఏ ఎల్ ఎం ఎస్ సి ,కమిటీ చైర్మన్ రోజా రాణి మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రంలో ఎక్కువమంది పిల్లలు లబ్ధిదారులు ఉన్నారని, పాఠశాల భవనంలో రెండు రూములే ఉన్నందున చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నర్సంపేట శాసనసభ్యులు మాధవ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వారితో మాట్లాడి అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణం కోసం కృషి చేస్తామని అన్నారు. 19వ వార్డు కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్ మాట్లాడుతూ..19, 20 వార్డుల పరిధిలో గల ఈ అంగన్వాడీ కేంద్రంలో టీచర్స్ సిబ్బంది మెరుగైన సేవలు అందిస్తున్నారని కొనియాడారు, సమాజానికి ఉపయోగపడే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిల్లల తల్లులకు తెలిపారు. స్థానిక అంగన్వాడి టీచర్ నల్ల భారతి మాట్లాడుతూ .రాష్ట్ర ప్రభుత్వ మే నెలలో సెలవులు ఇస్తూ టి హెచ్ ఆర్ ఇవ్వడానికి ఆదేశాలు ఇచ్చినందున తల్లి బిడ్డలు పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు, వేసవి నెలలో పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, చల్లని వాతావరణంలో ఉంచుతూ వారి ఆరోగ్య సంరక్షణలో జాగ్రత్తలు తీసుకోవాలని తల్లులకు తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్,సి డి పి ఓ, కౌన్సిలర్స్ చేతుల మీదుగా పిల్లలందరికీ గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ శ్రీరామోజు రోజా రాణి,ఎలకంటి విజయ్ కుమార్, పొన్నాల మనిషా, సూపర్వైజర్ అరుణ, పోషణ అభియన్ కోఆర్డినేటర్ శ్రీలత, అంగన్వాడీ టీచర్స్ నల్లా భారతి, ఎండి గౌసియా, ఆయా సునీత, విద్యా కమిటీ చైర్మన్ క్యాతం తేజశ్రీ, ఆశా కార్యకర్తలు రాజమణి, రమ, ఆర్ పి,లు రజిత,ఉమ, ఏ ఎల్ ఎం ఎస్ సి ,కమిటీ సభ్యులు చంకేసిఅనిత, గూడూరు రమ్య, చామంతుల మానస, పొనగంటి సహస్ర, బూస ప్రవళిక, మౌనిక, సిద్రా ముజాహిద్, నుస్రత్, సాజియా, ఆసిఫా, కవిత, సుస్మిత, దివ్య,శిరీష, సరిత, తల్లులు వారి పిల్లలు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీ వేణుగోపాలస్వామి స్వామి అధ్యయన బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**-భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి మంగళాశాసనాలు పొందండి**
**-ఆలయ అర్చకులు ఆరుట్ల మాధమూర్తి**

**ఆత్మకూర్ :ఏప్రిల్ 25 ,(తెలంగాణ పత్రిక):**



ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు, ఆలయ అర్చకులు ఆరుట్ల మాధవమూర్తి ఆచార్యులు విస్తృత ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు ఆహ్వానం పలుకుతూ శనివారం ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. ఏప్రిల్ 26, 2026 (ఆదివారం) నుండి మే 1, 2026 (శుక్రవారం) వరకు ఈ బ్రహ్మోత్సవాలు నిర్వహించబడనున్నాయి. ఈ సందర్భంగా ప్రతిరోజూ ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, వాహన సేవలు, వేద పారాయణాలు, అలంకరణలు, వివిధ ధార్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ముఖ్య కార్యక్రమాలు ఇలా. ఏప్రిల్ 26: ఆదివారం: సాయంత్రం తొళ్ళక్కం అధ్యయనోత్సవారంభం ఏప్రిల్ 27: సోమవారం: ఉదయం 8 గంటలకు ప్రబోధ కి, ప్రబంధ సేవ కాలము తీర్థ ప్రసాద గోష్టి సాయంత్రం పరమ రథోత్సవం. ఏప్రిల్ 28: మంగళవారం: పుణ్యా వచనం యాగశాల ప్రవేశం అంకురారోపణ ధ్వజారోహణం (గరుడ ముద్ద) సాయంత్రం భేరి పూజ దేవత ఆహ్వానం హోమం బలిహరణం. ఏప్రిల్ 29: బుధవారం: ఉదయం 8గంటలకు ప్రబోతికి హోమం బలిహరణం సాయంత్రం 6 గంటలకు హోమం బలిహరణం రాత్రి 8 గంటలకు శ్రీవారి కల్యాణోత్సవం. ఏప్రిల్ 30: గురువారం:ఉదయం 8 గంటలకు ప్రబోధకి పూర్ణాహుతి, బలిహరణం, శ్రీ పుష్పయాగం, ద్వాదశ ఆరాధన.మే 1: శుక్రవారం: ఉదయం 8 గంటలకు ప్రబోధకి, సహస్ర తులసి అర్చన, బళ్ళు తిరుగుట మొక్కులు చెల్లించుట స్వామి వారి తీర్థం జరుగుతాయని,ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని . గ్రామ పెద్దలు, యువత, భక్తులు కలిసి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ భజన మండలి , ఆలయ అర్చకులు ఆరుట్ల మాధవమూర్తి ఆచార్యులు పిలుపునిచ్చారు.భక్తి, సేవా భావంతో నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పడంతో పాటు గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని శ్రీ వేణుగోపాల స్వామి భజన మండలి తెలిపారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే మలేరియా నియంత్రణ





**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 తెలంగాణ పత్రిక**

వరంగల్: ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఎంజీఎం నర్సింగ్ స్కూల్ నుండి ప్రారంభమైన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎంజీఎం అకాడమిక్ హాల్‌లో జరిగిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యంతోనే మలేరియా నియంత్రణ సాధ్యమని తెలిపారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ సంవత్సరానికి ప్రకటించిన నినాదం "మలేరియాను అంతం చేసే దిశగా కృషి -- ఇప్పుడు మనం చేయగలం, ఇప్పుడు మనం తప్పక చేయాలి" స్ఫూర్తితో 2030 నాటికి మలేరియా రహిత సమాజం సాధనలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్రత్యేకంగా ఆరోగ్య కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది కీటక జనిత వ్యాధుల బారిన పడే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో యాంటీ లార్వల్ చర్యలు చేపట్టాలని, ప్రజలు వ్యక్తిగత పరిసర పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా విభాగం ఏర్పాటు చేసిన అవగాహన ప్రదర్శనశాలను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. మలేరియా నివారణపై రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ, జిల్లాలో మలేరియా నివారణకు చేపడుతున్న చర్యలను వివరించారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు మేడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఒక్క కేసు మాత్రమే నమోదైందని తెలిపారు. వ్యాధి ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తుగా నిర్ధారణ పరీక్షల శిబిరాలు నిర్వహించడం ద్వారా ముప్పును అరికట్టగలిగామని చెప్పారు. ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరిష్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ, మలేరియా రోగులకు అందిస్తున్న వైద్య సేవలను వివరించారు. జిల్లా మలేరియా అధికారి కే. రజిని మాట్లాడుతూ, మలేరియా లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తూ ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, మలేరియా కార్యాలయ సిబ్బంది, హెల్త్ ఎడ్యుకేటర్లు, మున్సిపల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, నర్సింగ్ విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహాసభల్లో తీసుకున్న తీర్మానాలతో ఉద్యమాలు

**-93 మందితో రాష్ట్ర కమిటీ ఏర్పాటు.**
**-తెలంగాణలో రైతు ఉద్యమాలే కీలకం.**
**-తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పోతినేని సుదర్శన్ రావు, తీగల సాగర్.**

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మూడు రోజులపాటు జరిగిన తెలంగాణ రైతు సంఘం మూడవ మహాసభలో తీసుకున్న పలు అంశాలు, కర్తవ్యాలను, రైతు సమస్యలపై భవిష్యత్తులో తెలంగాణ లో రైతు ఉద్యమాలు చేసేందుకు మహాసభ తీర్మానం చేయడం జరిగిందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పోతినేని సుదర్శన్ రావు, తీగల సాగర్ లు స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో మూడు రోజులపాటు విజయవంతంగా జరిగిన రాష్ట్ర మూడో మహాసభల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహాసభ తీర్మానాలు, కార్యాచరణ విషయాలను మీడియాకు వెల్లడించారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడవ మహాసభలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈనెల 23, 24, 25 తేదీల్లో కొత్తగూడెం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్ లో విజయవంతంగా ముగిశాయి.ఈ మహాసభల్లో రైతాంగానికి సంబంధించిన 30 అంశాలను చర్చించి తీర్మానం చేయడం జరిగింది. ప్రభుత్వం వ్యవసాయ ప్రణాళికను రూపొందించి సక్రమంగా అమలు చేయాలి, అవి శాస్త్రీయబద్ధంగా ఉండాలి, ప్రభుత్వం చిత్తశుద్ధితోటి పంటల ప్రాణాలికను అమలు చేయాలంటే వ్యవసాయానికి అవసరమైన ఎరువులు, పురుగు మందులు, ఎరువులు వీటికి సంబంధించి సమస్యలు లేకుండా ఉండాలని, సక్రమంగా సాగునీరు అందించాలన్నారు. ఎరువులు, పురుగు మందులు ఇలాంటి అంశాలలో జరుగుతున్న లోపాన్ని సరిచేయాలని, సరైన పద్ధతిలో ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వాన్ని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి, ధరణి, చట్టాల్లో గతంలో వచ్చిన సమస్యలే పునరావతం అవుతున్న నేపథ్యంలో వాటిని సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మూడుసార్లు చేసుకుంటున్న పోడు సాగుదారులకు నాలుగు లక్షల ఎకరాలకు ప్రభుత్వం పట్టాలి ఇచ్చినప్పటికి ఇంతవరకు లబ్ధిదారులకు సేద్యం చేసుకోవడానికి వీలు కల్పించడం లేదు. వెంటనే లబ్ధిదారులకు భూమి చూపించి సేద్యం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, వారికి రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇతర సౌకర్యాలు కూడా కల్పించాలని కోరారు. ఆ నాలుగు లక్షల ఎకరాల లబ్ధిదారులకు రైతుబంధు అందజేయాలని మహాసభ తీర్మానం చేయడం జరిగిందన్నారు.. ఇంకా పోడు పట్టాలు ఇవ్వాల్సిన అర్హులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని, రైతుబంధు అమలు చేసి సహకార రుణాలు అందజేయాలన్నారు.. ఈ తీర్మానాలను అమలు చేయడం కోసం రానున్న రోజుల్లో కచ్చితంగా పెద్ద ఎత్తున రైతు ఉద్యమాలు నిర్మించేందుకు తీర్మానాలు చేయడం జరిగింది . అదేవిధంగా దేశవ్యాప్తంగా రైతుల ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని, అమెరికా భారత్ వాణిజ్య ఒప్పందం వలన భారత రైతంగం గురించి చర్చించడం జరిగింది అన్నారు. మూడు రోజులపాటు జరిగిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడవ సభలు విజయవంతంగా జరిగాయి. రాబోయే మూడు సంవత్సరాల కాలం పాటు జరిగే పోరాటాలు, ఉద్యమాలకు నూతన కమిటీ నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరిగింది. 93 మందితో నూతన రాష్ట్ర కమిటీ ఎన్నికయింది, 29 మందితో నూతనంగా అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి, ఉపాధ్యక్షులతో ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ రాబోయే మూడు సంవత్సరాల కాలంలో రైతన్న ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించనున్నారు. ఈ మహాసభలు చివరి రోజు భవిష్యత్తులో తక్షణం రైతంగం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేసేందుకు సిద్ధమయ్యారు.




మొక్కజొన్న పంటలు చేతికొచ్చిన తరుణంలో కనీసం మద్దతు ధర రూ. 2400లు కేటాయించి వెంటనే కొనుగోలు చేయాలని, నిబంధన లేకుండా పండించిన పంట అంతా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు. ఇప్పటికే వరి కోతలు ప్రారంభమైన ప్రాంతాలలో వారి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఈనెల 27వ తేదీ నుంచి మే 5వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో కొనుగోలు కేంద్రాలని సందర్శించి, అక్కడ జరుగుతున్న అక్రమాలను, అవినీతిని ఎండగట్టే విధంగా వినతి పత్రాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. రైతు భరోసా ఎకరాకి.. ఎకరాకి...కాకుండా తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రైతు భరోసా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.7500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభ కానున్న నేపథ్యంలో ఖరీఫ్ సీజన్ కు కావాల్సిన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు వాటన్నిటినీ రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. సబ్సిడీ కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ అంశాల మీద రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఈ మహాసభలో కర్తవ్యాలుగా తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మూడు శోభన్, జూలకంటి రంగారెడ్డి, అన్నవరం సత్యనారాయణ, కొక్కెరపాటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కవిత కొత్త పార్టీ ఆవిష్కరణకు భారీగా తరలిన జనం

**-జాగృతి నాయకులు కూర సురేష్ పటేల్ ఆధ్వర్యంలో**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25**

నేడే రాష్ట్ర రాజకీయ క్షేత్రంలో నేడు మరో కీలక ఘట్టం ఆవిష్కరం కానుంది గత కొన్నాళ్లుగా సాగుతున్న ఉత్కంఠగా తెలంగాణ జాగృతి వ్యవస్థాప అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాజకీయ పార్టీ ఆవిర్భావం కాబోతున్న సందర్భంగా మేడ్చల్ జిల్లా అద్వయ కన్వెన్షన్ ముషీరాబాద్ లో ప్రకటించబోతున్న నేపథ్యంలో మండలం నుండి జాగృతి నాయకులు కూర సురేష్ పటేల్ ఆధ్వర్యంలో శనివారం రోజు ముషీరాబాద్ సభకు భారీ ఎత్తున బయలుదేరారు, ఈ సందర్భంగా కూర సురేష్ మాట్లాడుతూ ముషీరాబాద్ లో జరగబోయే సభకు పెద్ద మొత్తంలో 33 జిల్లాల నుండి అన్ని వర్గాల ప్రజలకు మహిళలు, స్వచ్ఛందంగా తరలివస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ, తెలంగాణలో జాగృతి నాయకురాలు ప్రశ్నించు"పోరాడు" పరిష్కరించు"అనే నిదానంతో వెళుతున్న జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీ గా ఎదుగుతున్న తరుణంలో అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు



# పేదలకు ఉచిత బియ్యం పంపిణీ



**ఇల్లంతకుంట ఏప్రిల్ 25 తెలంగాణ పత్రిక**

ఇల్లంతకుంట మండలంలోని నర్సక్కపేట గ్రామంలో పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ సర్పంచ్ బెంద్రం శంకరమ్మ ప్రతి నెల నిరుపేదలకు 10 కిలోల బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమం ఐదేళ్ల పాటు కొనసాగించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామ ప్రజలు తనను గెలిపించి ఇచ్చిన విశ్వాసానికి ప్రతిఫలంగా తమకు చేసిన హామీలను నెరవేర్చడం తన బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి ఉపయోగపడే విధంగా "జై శ్రీరామ్" బియ్యాన్ని అందజేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్యం తిరుపతి , ఉప్పులేటి ప్రశాంత్ , బద్దం తిరుపతి రెడ్డి , దయాల శేఖర్ , రాగటి తిరుపతి పాల్గొన్నారు.

# శాస్త్రీయ సాగుతోనే రైతుల ఆర్థికాభివృద్ధిలి

**-నత్రజని, భాస్వరం, పొటాష్‌లను సమతుల్యంగా వాడాలి:.......**
**-ఆత్మ పీడీ విజయ నిర్మల**

**పరకాల/గీసుకొండ/ ఏప్రిల్ 25 తెలంగాణ పత్రిక**



మండలంలోని ఆరెపల్లి గ్రామంలో 99 రోజుల 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఏరువాక సాగుబడి కార్యక్రమం నిర్వహించబడింది. గ్రామ సర్పంచ్ తుమ్మనపల్లి స్వప్న శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి వరంగల్ జిల్లా ఆత్మ ఏటీఎం ఏ ,ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి విజయ నిర్మల ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ.. పంట సాగులో నత్రజని, భాస్వరం, పొటాష్ సూక్ష్మ పోషకాలను సమతుల్యంగా వాడాలని రైతులకు దిశానిర్దేశం చేశారు. విచక్షణారహితంగా వాడుతున్న కాంప్లెక్స్ ఎరువుల వల్ల నేల పొరల్లో పేరుకుపోయిన భాస్వరాన్ని తిరిగి మొక్కలకు అందించడంలో పి ఎస్ బి(ఫాస్ఫేట్ సాల్యుబలైజింగ్ బ్యాక్టీరియా)వంటి జీవన ఎరువులు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అలాగే, ట్రైకోడెర్మా, సూడోమోనాస్ వంటి జీవ శిలీంద్రనాశనులను వాడటం వల్ల వేరు వ్యవస్థ చుట్టూ రక్షణ కవచం ఏర్పడి, ఎండు తెగులు వంటి వ్యాధుల నుండి పంటలను కాపాడుకోవచ్చని సూచించారు. మామునూర్ కె వి కె శాస్త్రవేత్త సౌమ్య మాట్లాడుతూ పత్తి, మొక్కజొన్న, వరి పంటల్లో అధిక రసాయనాల వాడకం వల్ల నేల, నీరు, గాలి కాలుష్యమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎరువులను తగు మోతాదులో వాడుతూ జీలుగ, పెసర లాంటి పచ్చి రొట్ట ఎరువునించే పప్పు జాతి పంటలను తొలకరికి ముందు విత్తుకొని భూమిలో కలియాదున్నితే సేంద్రియ కర్బనం భూమిలో పెరిగి గుల్లబారి కోట్లాది సూక్ష జీవులు వృద్ధి చెందుతాయని వివరించారు.ఉద్యాన అధికారి తిరుపతి మాట్లాడుతూ మండలంలో ఆయిల్ పామ్ సాగుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని, సుస్థిర ఆదాయం కోసం రైతులు ఈ పంట వైపు మొగ్గు చూపాలని కోరారు. ఉద్యాన శాఖ పథకాలపై అవగాహన కల్పించారు.మండల వ్యవసాయ అధికారి పి. హరిప్రసాద్ బాబు మాట్లాడుతూ ఎరువుల వాడకంలో రైతులు తప్పనిసరిగా 4:2:1 (గోల్డెన్ రూల్) నిష్పత్తిని పాటించాలని, అంటే 4 పాళ్ళు నత్రజని, 2 పాళ్ళ భాస్వరం, 1 పాలు పొటాష్ ఇచ్చేలా ఎరువులు వేయాలని స్పష్టం చేశారు. గ్రామ సర్పంచ్ తుమ్మనపల్లి స్వప్న శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే ఇలాంటి విజ్ఞానదాయక కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని కోరారు. అనంతరం నేషనల్ సీడ్ కార్పొరేషన్ వారి ఉచిత కూరగాయల విత్తన కిట్లను సర్పంచ్ ఆత్మ పీడీ చేతుల మీదుగా రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఏ ఈ ఓ పి,స్మిత, హెచ్ఈఓ వేణు కుమార్, తుమ్మనపల్లి శ్రీనివాస రావు, బి. నారాయణ రెడ్డి, రాజిరెడ్డి పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.పి. హరిప్రసాద్ బాబు,మండల వ్యవసాయ అధికారి, గీసుగొండ.

# వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలకు రావాలని కలెక్టర్కు ఆహ్వానం

**కామారెడ్డి, ఏప్రిల్ 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



కామారెడ్డి జిల్లా కేంద్రం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ని ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలోపాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ గుప్తా పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు మొగిలి పల్లి భూమెష్ గుప్తా జిల్లా అధికారి రంగా వెంకటేశ్వర్ గౌడ్ వళిపిశెట్టి భాస్కర్ మొగిలిపల్లి రమేష్ గుప్తా పాల్గొన్నారు.

## రెవెన్యూ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష





జగిత్యాల పట్టణం(తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 25

జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధ్యక్షతన, అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్. లత సమక్షంలో ఐడీఓసీ కలెక్టరేట్, జగిత్యాల సమావేశ మందిరంలో శనివారం ఆర్డీవోలు, తహసీల్దార్లు మరియురెవెన్యూ అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో సదాబైనామా కేసులు, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు సదాబైనామా,అసైన్డ్ భూములు మినహా, అసైన్డ్ భూముల వ్యవహారాలు, రీ--సర్వే గ్రామాలలో జీఐఎస్ ఆధారిత డిజిటైజేషన్, భూ భారతి పెండెన్సీ, ఫుల్ షేప్ అలియనేషన్ ప్రతిపాదనలు, మీ సేవా దరఖాస్తుల పెండెన్సీ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్యాడీ కొనుగోలు పురోగతి, డిఫాల్టర్ రైస్ మిల్లర్లపై ఆర్.ఆర్. చట్టం ప్రకారం తీసుకున్న చర్యలు, ఇసుక నిర్వహణ, తడిబూముల నిర్వహణ, సి.ఏ. భూములు, అటవీ రెవెన్యూ సంయుక్త ప్రత్యేక దర్యాప్తు బృందం సంబంధిత అంశాలు మరియు అటవీ రెవెన్యూ వివాదాలు గురించి సమీక్షించారు. ఇకపై ఎస్.ఐ.ఆర్ ఎన్నికలు, జనగణన, కోర్టు కేసులు, జాతీయ రహదారుల భూసేకరణ తదితర అంశాల పురోగతిపై సంబంధిత అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి అంశంపై సమయపాలనతో పనిచేసి పెండింగ్ కేసులను తగ్గించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, రెవెన్యూ డివిజనల్ అధికారులు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, తహసీల్దార్లు, సివిల్ సప్లై అధికారులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 15 రోజులపాటు జన గణన లెక్కిస్తారు

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి, ఏప్రిల్ 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



జనగణన-2027: స్వీయ గణనకు అవకాశం 26-04-2026 నుండి 10-05-2026 వరకు https://se.census.gov.in పోర్టల్‌లో నమోదు చేసుకోండి ప్రజలందరూ భాగస్వాములు కావాలి: కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కామారెడ్డి జిల్లాలోజనగణన--2027 కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న గృహ లెక్కింపు మరియు గృహ గణన -- హెచ్ఎల్ఓ ప్రక్రియకు సంబంధించి స్వీయ గణన కార్యక్రమం 26-04-2026 నుండి 10-05-2026 వరకు నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ ప్రధాన గణన అధికారి శ్రీ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "ప్రజల సౌకర్యార్థం కేంద్ర ప్రభుత్వం స్వీయ గణన కోసం ప్రత్యేకంగా https://se.census.gov.in వెబ్ పోర్టల్‌ను అందుబాటులో ఉంచింది. ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు.

**స్వీయ గణన విధానం:**

1. ప్రతి కుటుంబం తమ గృహ వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు.
2. మొబైల్ ఫోన్, కంప్యూటర్ లేదా ఇంటర్నెట్ సౌకర్యం ఉన్న ఏ పరికరం ద్వారా అయినా ఈ ప్రక్రియ పూర్తి చేయవచ్చు.
3. నమోదు పూర్తయిన తర్వాత ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్య లభిస్తుంది.
4. ఆ గుర్తింపు సంఖ్యను మీ ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్‌కు తప్పనిసరిగా తెలియజేయాలి.
5. నమోదు చేసిన వివరాలను అవసరమైతే తర్వాత సవరించుకునే అవకాశం కూడా ఉంది.

"జనగణన ద్వారా సేకరించే సమాచారం ఆధారంగానే దేశ, రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందుతాయి. కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా సరైన సమాచారం నమోదు చేయాలి. జిల్లా ప్రజలందరూ స్వీయ లెక్కింపు ప్రక్రియలో చురుగ్గా పాల్గొని జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి" అని కలెక్టర్ కోరారు.

**ముఖ్యమైన తేదీలు:**

స్వీయ గణన: 26-04-2026 నుండి 10-05-2026 వరకు

గృహ లెక్కింపు మరియు గృహ గణన -- హెచ్ఎల్ఓ: 11-05-2026 నుండి 09-06-2026 వరకు. ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం తప్పనిసరిగా పాల్గొనవలసిందిగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

### తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థికి జపాన్ లో పిహెచ్డి చేసే అవకాశం

కామారెడ్డి ,ఏప్రిల్ 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ విశ్వవిద్యాలయం, కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం బేసిక్ వద్దగల సౌత్ క్యాంపస్ యూనివర్సిటీలో భౌతిక శాస్త్ర విభాగం లో ఎం.స్సీ పూర్తి చేసిన కొల్లి సాయి తేజ కి జపాన్ లోని ప్రఖ్యాత షిబుర ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ లో ప్రొఫెసర్ మురళీధర్ ఆధ్వర్యం లో అతివాహకాల మీద పి హెచ్‌డి చేసే అవకాశం లభించింది. ఇందుకు అయ్యే ఖర్చు ,స్కాలర్షిప్ మొత్తం కూడా జపాన్ గవర్నమెంట్ అందించనుంది. ఈ ఘనత సాధించిన సాయి తేజ ని భౌతిక శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ మోహన్ , బి ఓ ఎస్డా.హరిత ,డాక్టర్ లలి పిట్ల , దిలీప్, డా.శ్రీమాత అభినందించారు.

# త్రాగునీటి సరఫరా పై హెల్ప్ లైన్లు ఏర్పాటు చేయాలి

**-క్షేత్రస్థాయిలో పర్యవేక్షణతో నిరంతర నీటి సరఫరా నిర్ధారించాలి.**
**-నాలుగు రోజుల్లో పెండింగ్ త్రాగునీటి సమస్యల పరిష్కరించాలి.**
**-జిల్లా కలెక్టర్ అంకిత్**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25






వేసవికాలంలో త్రాగునీటి కొరత సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి, జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో హెల్ప్‌లైన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కార్యాలయం నుండి నిర్వహించిన జూమ్ సమావేశం ద్వారా భద్రాచలం పి.ఓ రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ శాఖ అధికారులతో కలెక్టర్ వేసవిలో త్రాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో త్రాగునీటి సరఫరా పర్యవేక్షణ బాధ్యత ఎంపీడీవోలదేనని స్పష్టం చేశారు. మిషన్ భగీరథ అధికారులు, ఎంపీడీవోలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రతి గ్రామానికి నిరంతర నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యటించి త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటి ఎద్దడి ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నీటి వనరులు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి మండలం, గ్రామంలో బోర్‌వెల్లు, చేతి పంపులు వంటి ప్రత్యామ్నాయ వనరులను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే చేపట్టాలని స్పష్టం చేశారు. మోటార్లలో లోపాలు తలెత్తినపుడు తక్షణమే మరమ్మతులు చేయడానికి అదనపు మోటార్లు, జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. త్రాగునీటి సరఫరా పరిస్థితిపై ప్రతిరోజూ నివేదికలు సమర్పించాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎంపీడీవో, ఎంఆర్ఓ కార్యాలయాల్లో హెల్ప్‌లైన్ నంబర్లను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని, గ్రామాల్లో చివరి దూర ప్రాంతాలకు కూడా ఎటువంటి అంతరాయం లేకుండా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమస్య తలెత్తిన వెంటనే గరిష్టంగా 24 గంటల్లోపు పరిష్కరించాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు ప్రతి వార్డులో ఉదయం నీటి సరఫరా సమయంలో క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించి, ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం మండలాల వారీగా త్రాగునీటి సమస్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించిన కలెక్టర్, ముఖ్యంగా చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో గుత్తికొయ హ్యాబిటేషన్లలో సమస్యలు అధికంగా ఉన్నాయని గుర్తించి, వాటికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాల్వంచలో 55, చర్లలో 54, దుమ్ముగూడెంలో 55 త్రాగునీటి సమస్యలు ఉన్నప్పటికీ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగమైన 99 రోజుల కార్యాచరణలో వాటిని ఎందుకు పరిష్కరించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవోలు మండల స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారా? ఇంకా పనులు పెండింగ్‌లో ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు. నిర్లక్ష్యం సహించబోదని స్పష్టం చేస్తూ, నాలుగు రోజుల్లోపే అన్ని త్రాగునీటి సమస్యలను పరిష్కరించాలని గట్టిగా ఆదేశించారు. రానున్న మూడు నెలలు అత్యంత కీలకమని , ఎక్కడా నీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న త్రాగునీటి సమస్యలపై సమగ్ర నివేదికలు సమర్పించి, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**-141 వ మేడే ను జయప్రదం చేయండి.**
**-మోడెం మల్లేశం ఏఐఎఫ్టియు ( న్యూ ) రాష్ట్ర అధ్యక్షులు**

నర్సంపేట ఏప్రిల్ 25 తెలంగాణ పత్రిక



నర్సంపేట లోని వ్యవసాయ మార్కెట్లో పనిచేయుచున్న అన్నం రాజు కోర్టు హమాలీ కార్మికులు 25 మంది ఏఐఎఫ్ టి యు న్యూ కార్మిక సంఘంలో చేరిన సందర్భంలో, కార్మిక వర్గ సమస్యలు, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ను కాపాడాలని, మోడీ ఫాసిస్టు విధానాలు విడనాడాలని మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అన్నం రాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా మొడెం మల్లేశం పాల్గొని మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకుని కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ బోలి జాతి కంపెనీల యజమానులకు అనుగుణంగా లేబర్ కోడులను తీసుకువచ్చి దేశవ్యాప్తంగా అమలుకు పూనుకోవడం జరుగుతుంది. ఇది కార్మిక వర్గానికి తీరని నష్టం కార్మిక వర్గం ఎన్నో సంవత్సరముగా పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాచివేయటం కార్పొరేట్ శక్తులకు దేశ కార్మిక వర్గ శ్రమను కారు చౌకగా కట్టబెట్టడానికి మోడీ ప్రభుత్వం కోరుకుంటుంది. అతి కొద్ది మంది చేతుల్లో దేశ సంపద కేంద్రీకృతం అయిందని, దీనితో ఆర్థిక అసమానతలు పెరిగి, ఉద్యోగ, ఉపాది అవకాశాలు లేక అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్, బహుళ జాతి కంపెనీలకు వత్తాసు పలుకుతూ దేశ సంపదను,ప్రభుత్వ రంగ సంస్థలను వారికి ధారధత్తం చేస్తున్నారని విమర్శించారు. మోడీ సర్కార్ సహకారంతో ఆదాని చట్టాలను ఉల్లంఘించి, రకరకాల దందాలను కొనసాగించి,వేల కోట్ల ఆస్తులు కూడగట్టుకున్నడని వివరించారు. మోడీ బడ్జెట్ లో సంక్షేమ కార్యక్రమాలకు కేటాయింపులు కోత విధించారని దీనితో ప్రజల జీవన ప్రమాణాలు మరింత దిగజారుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.మోడీ ప్రభుత్వం వేష, భాష, ఆహారపు అలవాట్లపై ఆంక్షలు విధిస్తుందని, ప్రజాస్వామిక హక్కులను నిరాకరిస్తుందని అన్నారు. సోషల్ మీడియాలో కూడా తమ అభిప్రాయాలను వినిపించితే దాడికి పూనుకుంటున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని, ఇలాంటి విషపూరితమైన వాతావరణాన్ని కి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీడీ, హమాలి, భవన నిర్మాణం,గ్రామ పంచాయితీ, మిషన్ భగీరథ, స్కీం వర్కర్లు,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ లకు శ్రమకు తగిన వేతనాలు లేకపోవడంతో వారి బ్రతుకులు దుర్భరంగా మారాయని అన్నారు. శ్రామికులు సంపద సృష్టికర్తలని వీరికి చట్ట బద్ద హక్కులు కల్పించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు కూలీరేట్లను పెంచాలని, అసంఘటిత రంగంలో పనిచేయుచున్న లక్షల మంది కార్మికులకు ఎలాంటి హక్కులు లేక కనీస వేతనాలు లేక నిత్యం కార్మికులు దుర్భర జీవితాలను గడుపుతున్నారు. కార్మికులు పనిచేసే పరిశ్రమలలో కనీస సౌకర్యాలు లేక అనారోగ్యాలకు గురై పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్యానికి తమ జీవితాలను బలి పెడుతున్నారు. రాష్ట్రంలో ఫార్మ కంపెనీలను ఇతర భహు లజాతి కంపెనీల పరిశ్రమలను నెలకొల్పుటకు రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజల అభిప్రాయాలను, ఆలోచనలను పక్కకు పెట్టి నియంతృత్వంగా వ్యవహరిస్తూ, తమ హక్కుల కోసం ఉద్యమిస్తున్న ప్రజలపై నిర్బంధాన్ని, అణిచివేతను కొనసాగిస్తున్నాడు. ఇప్పటికైనను ఇలాంటి తప్పుడు విధానాలకు స్వస్తి పలికి కార్మిక, రైతు ప్రయోజనాల వైపు ఆలోచన చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేయడం జరిగినది. మే 1వ తేదీన 141 వ మేడే ను ఘనంగా నిర్వహించాలని కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ అనుబంధం ఏఐఎఫ్టియు (న్యూ) నాయకులు బొల్లెమైనా రమేష్ , ఆముదాల రమేష్ ఓర్సు రాజేందర్ పాకాల మజ్ను నాగరాజు సమ్మయ్య సురేష్ రాములు సదయ్య శ్రీకాంత్ కుమారస్వామి రాజేష్ సునీల్ హనీష్ కుమార్ రవి సురేందర్ లింగన్న ఈ వెంకన్న పట్టా వెంకన్న ఐత కుమార్ మల్సూర్ పున్నం రాజు మూడు లక్ష్మణ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన ఆసుపత్రి లో ఉచిత ప్రత్యేక మెగా గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్య శిబిరం

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25



సింగరేణి సంస్థ చైర్మన్ ఒ మేనేజింగ్ డైరక్టర్ డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి, ఐఏఎస్ డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు ఆదేశాల మేరకు సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ సూచనల మేరకు సింగరేణి సంస్థలో పనిచేసే ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, రిటైర్డ్ కార్మికులు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం లో భాగముగా వారి కోసం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో గ్యాస్ట్రోఎంటరాలజీ సమస్యలు గల వారి కొరకు రెనోవా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, హైద్రాబాద్ వారిచే శనివారం నాడు సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు ఉచిత ప్రత్యేక మెగా గ్యాస్ట్రోఎంటరాలజీ పరీక్షా వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏసిఎంఓ ఎం.ఉష హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సంధర్భముగా ఏసిఎంఓ ఎం.ఉష మాట్లాడుతూ సింగరేణి సంస్థ కార్మికుల, ఉద్యోగుల సంక్షేమం విషయములో ముందు వరుసలో ఉంటుంది అని సింగరేణి లో పనిచేసే ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, రిటైర్డ్ కార్మికులు వారి కుటుంబ సభ్యులకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలనే ఉద్దేశం తో ఉద్యోగులు హైద్రాబాద్ కు వెళ్ళే అవసరం లేకుండా వారి సౌలభ్యం కొరకు హైద్రాబాద్ లో గల అన్నీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల వారిచే మన సింగరేణి ఆసుపత్రులలోనే వైద్యం అందిస్తున్నామని, అందులో భాగముగా శనివారం రెనోవా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, హైద్రాబాద్ వారిచే జీర్ణవ్యవస్థ కు సంబందించిన వ్యాధులు, తీవ్రమైన లేదా దీర్ఘకాలికంగా వేధిస్తున్న కడుపు నొప్పి, తరచుగా గుండెల్లో మంట, ఆహారం మింగడంలో ఇబ్బంది, మలబద్ధకం లేదా రక్త విరేచనాలు, ఆకస్మికంగా బరువు తగ్గడం మొదలుగు లక్షణాలు గల వారి కోసం ప్రత్యేక ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించుకుంటున్నామని తెలిపారు. అదే విధముగా ప్రతీ రెండవ ఆదివారం నాడు సింగరేణి ప్రధాన ఆసుపత్రి లో సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపులను నిర్వహించుకుంటున్నామని, కావున ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, రిటైర్డ్ కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఈ సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపులను కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి హాజరైన మొత్తం 75 మంది కి నిష్ణాతులైన రెనోవా ఆసుపత్రి వారి సిబ్బంధి చే ఉచితముగా ప్రత్యేక పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఎండోస్కోపీ పరీక్షలను చేసి వారికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో ఏసిఎంఓ ఎం.ఉష, డివై.సిఎంఓ లు నాగరాజు, కే.ఎస్.విశ్వమేధి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ డి. లలిత, రెనోవా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సిబ్బంది, మెయిన్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అల్లం బాల కిషోర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఉచిత 'శీతల మజ్జిగ పంపిణీ

-దాహ నివారణ సేవ లో
-అల్లం వారి కుటుంబానికి పొగడ్తల వర్షం.......

పరకాల/గీసుకొండ/ ఏప్రిల్ 25 తెలంగాణ పత్రిక

ఎండ తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న ఈ సమయంలో, రైతులు, పశువుల వ్యాపారులు ప్రయాణికులకు చల్లని ఉపశమనం కల్పించే ఉద్దేశ్యంతో అల్లం బాల కిషోర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత 'శీతల మజ్జిగ పంపిణీ' -- 'దాహ నివారణ సేవ' కార్యక్రమం కొమ్మాల అంగడి ప్రాంగణంలో ఘనంగా జరిగిందని కొమ్మల సంతకు వచ్చిన ప్రజలు అల్లం బాలకిషోర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మన ప్రియతమ నాయకులు అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి ఆలోచనతో ప్రారంభమైన ఈ సేవా కార్యక్రమం ప్రజల నుండి విశేష స్పందనను పొందింది. దాదాపు 3,000 మందికి పైగా రైతులు, పశువుల వ్యాపారులు ప్రయాణికులకు ఉచితంగా శీతల మజ్జిగ పంపిణీ చేసి, ఎండ వేడి నుండి ఉపశమనం కల్పించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా నాయకులు, గీసుకొండ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్, రాంపూర్ సర్పంచ్ రడం భరత్ మరియు జిల్లా నాయకులు అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా



స్వయంగా మజ్జిగ పంపిణీ చేయడం విశేషంగా నిలిచింది. ప్రజలతో కలిసిమెలిసి సేవ చేయాలనే వారి తపన ఈ కార్యక్రమం ద్వారా స్పష్టమైంది. ఈ సందర్భంగా కొమ్మాల సర్పంచ్ కన్నెబోయిన యమునా ప్రవీణ్, దశ్రుతండ సర్పంచ్ కేలోతు అమృత బిక్షపతి, సూర్య తండా సర్పంచ్ బాణోతు రాఘవేంద్ర, మాజీ ఎంపీటీసీ బానోతు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కేలోతు స్వామి అలాగే మాదాసి రాంబాబు, తుప్పరి వికాస్, గాడిదుల బొంద్యాలు, తుప్పరి ఉదయ్, యాగొని రజనీకాంత్, తోట కమలాకర్, ఎంబాడి శంకర్, దర్శనాల రాజు, బోయ అశోక్, సాయిలీ మధు, కాంద్రు మాధవ్ రావు, దౌడు సునీల్, బోగి శ్రీను, పాకనాటి మధు, పాకనాటి సురేష్, దౌడు రాజేష్, ధరంసోత్ వీరన్న, వాంకుడోత్ తిరుపతి, గూగులోతు రాజు, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రైతులు




పాల్గొన్నారు. ప్రతి శనివారం ఈ ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సమాజ సేవ పట్ల అంకితభావంతో, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా ఈ కార్యక్రమం ఆదర్శంగా నిలిచిందని స్థానికులు అభినందించారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలోనే రైతుల ఆందోళన

-50 కిలోల కంటే అదనంగా కాంటాలు పెట్టకూడదు
-గోనెసంచులు, లారీలను, అందుబాటులో ఉంచాలి
-కాంట ఆయన వెంటనే జొన్నలను లోడ్ చేయాలి
-మొక్కజొన్న కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి
-అఖిలభారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్
-కామ్రేడ్ గజ్జి లింగన్న సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుల డిమాండ్

గూడూరుమండల ప్రతినిధి ఏప్రిల్ 25. (తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా, శనివారం రోజున అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) మండల కమిటీ ఆధ్వర్యంలో, గూడూరు మండల కేంద్రంలో ఉన్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలభారత రైతుకూలీ సంఘం (ఏఐకెఎమ్ఎస్) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గుజ్జు దేవేందర్, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుల కామ్రేడ్ గజ్జి లింగన్న లు పాల్గొని మాట్లాడుతూ.. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల



వద్ద రైతులకు ఎలాంటి మోసం చేయకుండా 50 కేజీల వరకే కాంట పెట్టాలి. అలా కాకుండా 51 కిలోలను కాంట పెట్టడం సరైనది కాదని ఇది రైతులకు నష్టం చేకూరే విధంగా ఉంటుందని వారు అన్నారు. అదేవిధంగా మొక్క జొన్న కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసి, సకాలంలో గోనెసంచులను అందించి అదనపు ఎలక్ట్రిక్ తూర్పాల యంత్రాలను అందుబాటులో ఉంచి, రోజుకు ఒక్క లారీ కాకుండా ఐదు లారీలను ఏర్పాటు చేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద మంచినీటి సౌకర్యం, హమాలీలకు ఓ ఆర్ ఎస్ లను అందుబాటులో ఉంచి, నీడ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని, వానలు ఈదురు గాలులు విస్తున్న సందర్భంగా తార్పాలిన్స్ వెంటనే అందుబాటులో ఉంచాలని, ఎండలు బాగా కాస్తున్న సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద 10 గంటల నుండి 12



గంటల వరకు హమాలీలు, రైతులు పనిచేయాలని వారు అన్నారు. పై సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం అలాగే సంబంధిత అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో, దశలవారి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఆందోళన కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఇడంపాక శ్రీశైలం, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కోటెం అచ్చన్న, కొటేం వజ్జయ్య, కాడబోయిన నరసయ్య, రైతులు గూగుల్ సరిత, పాయం రఘు, ఎట్టి రమేష్, హరిలాల్, బాలియా, లింగయ్య, సూరయ్య, కిషన్ షేక్ సర్వర్ మియా, అరుణ, రమ, తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి నియోజక అభివృద్ధిపై ఎమ్మెల్యే కలెక్టర్ సంయుక్త సమీక్






కామారెడ్డి, ఏప్రిల్ 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శనివారం ఎమ్మెల్యే శ్రీ కాటిపల్లి వెంకటరమణారెడ్డి. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ "రైతే రాజు. వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలి. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా తార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలి" అని జిల్లా సహకార అధికారి రామ్మోహన్ గారికి సూచించారు. "ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం మనందరి బాధ్యత. అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి, నాణ్యమైన విద్య అందించాలి. 'బడిబాట' కార్యక్రమం ద్వారా గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించి, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులు సైతం ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చూడాలి. ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి" అని పిలుపునిచ్చారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. "తాగునీటి పైప్‌లైన్లు ధ్వంసమై సరఫరాకు ఆటంకం కలుగుతోంది. ఎక్కడైనా లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలి. అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా ప్రజలకు సరిపడా మంచినీరు అందించాలి" అని సూచించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీస్, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేసి తగిన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ "ఎమ్మెల్యే సూచనల మేరకు అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడికి చేరేలా చూడాలి" అని అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం కలిసి పనిచేస్తే కామారెడ్డి జిల్లా అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలుస్తుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

## సకాలంలో గర్భిణీ కి ఏ నెగిటివ్ రక్తం అందజేత

-ఉపాధ్యాయ లోకానికి ఆదర్శంగా పర్శ వెంకటరమణ

కామారెడ్డి, ఏప్రిల్ 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీ మహిళ రాజ్యలక్ష్మి (28) కి ఏ నెగిటివ్ రక్తం అవసరమని డాక్టర్లు తెలియజేయడంతో మూడు రోజులుగా కుటుంబ సభ్యులు ప్రయత్నించినప్పటికీ వారికి కావాల్సిన ఏ నెగటివ్ రక్తం దొరకపోవడంతో కామారెడ్డి రక్తదాతల సమూహాన్ని సంప్రదించడంతో వారికి కావలసిన రక్తాన్ని గండిమాసానిపేటలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న పర్శ వెంకటరమణ 28 వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ నేటి సమాజంలో తోటి వారికి సహాయం చేయాలనే మంచి ఆలోచన కొంత మందికి మాత్రమే ఉంటుందని, ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేయడమే కాకుండా ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం కోసం ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ ప్రాణదాతగా నిలుస్తున్న రక్తదాత వెంకటరమణను అభినందించడం జరిగింది, నిస్వార్థంగా సేవ చేస్తూ ఉపాధ్యాయ లోకానికి ఆదర్శంగా నిలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ అహ్మద్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## నీలోజిపల్లి గ్రామంలో వాటర్ ప్లాంట్ నిర్వహణ కమిటీ ఏర్పాటు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నీలోజిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం రోజున జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వులను అనుసరించి గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ నిర్వహణ కోసం ప్రత్యేక కమిటీని గ్రామ సభ ఆమోదంతో ఏర్పాటు చేయడం జరిగింది.

**కమిటీ సభ్యుల వివరాలు**

గౌరవ అధ్యక్షులు: అనుముల భాస్కర్ (సర్పంచ్, నీలోజిపల్లి)
అధ్యక్షులు: ఎర్ర శ్రీనివాస్ (తండ్రి: నర్సయ్య)
ఉపాధ్యక్షులు: ఆవుల నాగరాజు (తండ్రి: హన్మండ్లు)
ప్రధాన కార్యదర్శి: ఆవుల లక్ష్మణ్ (తండ్రి: మల్లయ్య)
కోశాధికారి: కత్తెరపాక దర్శన్ (తండ్రి: ఉషయ్య)
కార్యవర్గ సభ్యులు: 1. ఎర్ర రాములు (తండ్రి: నాంపల్లి)2. ఆవుల లక్ష్మి (భర్త: లచ్చిరెడ్డి)3. అనుముల పద్మ (భర్త: దేవయ్య)4. కూన మహేందర్ (తండ్రి: నర్సయ్య)5. ముస్కు నాగరాజు (తండ్రి: బాలరెడ్డి)6. అనుముల మల్లయ్య (తండ్రి: రాజయ్య) 7. ఆవుల శ్రీలత (భర్త: రాములు)గ్రామ ప్రజల సహకారంతో వాటర్ ప్లాంట్ సక్రమంగా నిర్వహించబడాలని గ్రామ సభలో నిర్ణయించబడింది.

## వైద్యఆరోగ్యశాఖ, జిల్లా సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో ఐడీఓసీ జిల్లా కలెక్టర్ సమీక్ష

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25, తెలంగాణ పత్రిక

ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో హెచ్ పీ వీ వ్యాక్సినేషన్ లక్ష్యం మేరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. హెచ్ పీ వీ వ్యాక్సినేషన్, టీబీ నిర్ధారణ, ఎన్ సీ డీ పరీక్షలు, అంగన్వాడి, పీ హెచ్ సీ భవనాలు, టాయిలెట్ల నిర్మాణాలు చైల్డ్ సేఫ్టీ వీక్, ఎంటీపీ ఆక్ట్ తదితర అంశాలపై వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్ శాఖ, జిల్లా సంక్షేమ శాఖ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో హెచ్ పీ వీ వ్యాక్సినేషన్ లక్ష్యం మేరకు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సిరిసిల్ల, ఏరియా ఆసుపత్రి వేములవాడ, ఇతర అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో పూర్తి చేయాలని, అంగన్వాడీల సహాయంతో బాలికలకు వ్యాక్సిన్ వేయాలని ఆదేశించారు. టీబీ ముక్త్ భారత్ లో భాగంగా 100 రోజుల కార్యాచరణ కింద జిల్లాలోని 42 గ్రామాల్లో మొబైల్ ఎక్స్ రే యంత్రం ద్వారా ఇప్పటి వరకు 24 గ్రామాల్లో టీబీ నిర్ధారణ పరీక్షలు పూర్తి చేశారని, మిగతా గ్రామాల్లో ప్రణాళిక ప్రకారం పరీక్షలు పూర్తి చేయాలని ఆదేశించారు. టీబీ కేసులు నమోదయ్యే గ్రామాల్లో పారిశుధ్య పనులు ప్రత్యేకంగా చేయించాలని, టీబీ బాధితులపై ప్రత్యేక శ్రద్ధ వహించి మందులు ఇవ్వాలని పోషకాహారం తీసుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు.

**భవన నిర్మాణ పనులు వేగం పెంచాలి**

పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, హెల్త్ సబ్ సెంటర్ అంగన్వాడీ భవనాలు అంగన్వాడీల్లో టాయిలెట్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం పనుల్లో వేగం పెంచి జూన్ లోగా పూర్తి చేయాలని సూచించారు. డీసీ హెచ్ ఎస్ ఆధ్వర్యంలో జిల్లాలోని వేములవాడ ఏరియా ఆసుపత్రి, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట సీ హెచ్ సీ లో ఓపీ నమోదు, ఇన్ పేషెంట్ ఇతర అంశాలపై ఆరా తీసి వైద్యులకు పలు సూచనలు చేశారు. ఎంటీపీ యాక్ట్ పై వైద్యులు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు చైల్డ్ సేఫ్టీ వీక్ ఈ నెల 27వ తేదీ నుంచి నిర్వహించాలని, షెడ్యూల్ కు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ, సంక్షేమ శాఖ పథకాలు, సేవలపై అవగాహన కల్పించాలని సూచించారు. మిషన్ వాత్సల్య పై అంగన్వాడీ టీచర్లు, ఆయాలు అవగాహన కల్పించి అర్హులైన వారి వివరాలు సేకరించి జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలకు పంపిన ఆర్ఓ ప్లాంట్లు బిగించి వినియోగంలోకి తీసుకురావాలని, ప్లేయింగ్ మెటీరియల్ పిల్లలు ఆడుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సమావేశంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ గిరీష్ బాబు, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జీ జీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, డీసీ హెచ్ ఎస్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి జిల్లాలో స్వీయ గణన ప్రక్రియ ప్రారంభం

**– జిల్లా కలెక్టర్ కె హైమవతి**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25 (తెలంగాణ పత్రిక):



జిల్లాలో స్వీయ గణన ప్రక్రియను ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె హైమవతి అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సెన్సెస్ –2027 ప్రక్రియలో భాగంగా ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణన(సెల్ఫ్ ఎమ్యునరేషన్) ప్రక్రియ గూర్చి తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ లకు జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ సమావేశం ద్వారా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెన్సస్ 2027లో భాగంగా,జిల్లాలో స్వీయ గణన ప్రక్రియను ఏప్రిల్ 26, 2026 నుండి మే 10, 2026 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెల్ఫ్ ఎమ్యునరేషన్ ప్రక్రియ ప్రచారం చెయ్యడానికి ఏప్రిల్ 26 న జిల్లాలోని స్థానిక ఎమ్మెల్యే, ఏంపి, జడ్జి, ఏంఎల్ సి లకు ముందస్తు సమాచారం అందించి వారి స్వగృహం లో నిర్దేశిత వెబ్‌సైట్ [se.census.gov.i అరిలో సెల్ఫ్ ఎమ్యునరేషన్, జియో టాగింగ్ ప్రక్రియ ఎమ్యునరేటర్లు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే రెండు బ్యాచ్ వారిగా ఎమ్యునరేటర్లకు శిక్షణ అందించామని తెలిపారు. ప్రతి మండలంలో గ్రామాల వారిగా గ్రామాల్లో సర్పంచ్, గ్రామాల్లో పలువురు ప్రముఖులు, మహిళ సమాఖ్య అధ్యక్షులు, సెల్ఫ్ ఎమ్యునరేషన్, జియో టాగింగ్ ప్రక్రియ చేసుకునేల చర్యలు తీసుకోవాలని తహసిల్దార్, ఏంపిడిఓ లను ఆదేశించారు. అలాగే మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు లచే సెల్ఫ్ ఎమ్యునరేషన్ చేయించాలని కమిషనర్ లకు ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులు వారి స్వంత గృహాల వద్ద సెల్ఫ్ ఎమ్యునరేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ డిజిటల్ విధానం ద్వారా పౌరులు ఎటువంటి ఆటంకం లేకుండా, ఇంట్లోనే ఉండి ఆన్‌లైన్ ద్వారా తమ ఇంటి వివరాలను నమోదు చేసుకోవచ్చని, తద్వారా గణన ప్రక్రియ మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా మరియు వేగంగా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా ప్రజలందరూ సెల్ఫ్ ఎమ్యునరేషన్ ఈ డిజిటల్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సెన్సస్ 2027 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. అనంతరం రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఎలక్ట్రోరల్ మ్యాపింగ్ ప్రక్రియ జిల్లాలో వేగం పెంచాలని ఆదేశించారు. రోజు వారిగా ఇచ్చిన టార్గెట్ ఆధారంగా ఈ నెల 30 వరకు ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ తప్పనిసరిగా పూర్తి పూర్తి చెయ్యాలని తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, జెడ్పీసిఈఓ రమేష్, డిపిఓ రవీందర్, సెక్టోరల్ అధికారి రామస్వామి, సూపరిండేంట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

**–అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 25, తెలంగాణ పత్రిక

రైతులు తాము కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లి, గొల్లపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు.

**రైస్ మిల్లుల్లో తనిఖీ**

ఎల్లారెడ్డిపేట మండలంలోని శ్రీ లలిత పరమేశ్వరీ, రుద్ర శివ ఇండస్ట్రీస్, శ్రీ రాజరాజేశ్వర ఇండస్ట్రీస్, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ మిల్లును అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. మిల్లులకు ధాన్యం లోడ్ తో వచ్చిన వాహనాలను ఆలస్యం చేయకుండా దింపుకొని వాహనాలు తిరిగి కొనుగోలు కేంద్రాలను వెళ్లేలా సహకరించాలని సూచించారు.

## సాయి రూప ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం వాటర్ బాటిల్స్ కార్యక్రమం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25, తెలంగాణ పత్రిక



వేములవాడ పట్టణంలోని రాజన్న ఆలయం ఆవరణంలో సాయిరూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం రోజు న అన్న ప్రసాదం వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు పిల్లీ బాబురావు మాట్లాడుతు వారి పేరు మీద అన్న ప్రసాదం వాటర్ బాటిల్స్ ఈ రోజు యాచాకులకి పంపిణి చేయడం జరిగింది అలాగే ప్రతి దాతలకు పేరు పేరు నా ధన్యవాదములు శనివారం రోజున మాకు సహకరించిన దాతలు ట్రస్టు ముఖ్యఅతిధి పిల్లి ఫణిందర్ పుట్టినరోజు సందర్బంగా మరియు మంద అశ్విత పుట్టినరోజు సందర్బంగా మాకు ఈ కార్యక్రమం సహకరించారు ఈ కార్యక్రమం లో ట్రస్టు కోశాధికారి దూలం భూమేష్ గౌడ్, ఎద్దండి రాజు, బోడిగే దేవరాజు, శివరాత్రి వెంకటేష్,వేముల సతీష్,గొశీటీ నవీన్ , తదితరులు పాల్గొన్నారు...

## మక్కలు పండించడమే పాపమా మక్కలతో రైతన్నల అరిగోస

-రైతులు పంట పండించడమే కష్టమైపోయిన ఈ కాలంలో......
-మక్కల కొనుగోలు కేంద్రాల తగ్గింపు,రైతులపై ప్రత్యక్ష దాడి అవుతుంది.....,
-వెంటనే కొనుగోలు కేంద్రాలు పెంపు అవసరం ఎంతైనా ఉంది......
-గీసుకొండ మండలంలోని రైతులు ప్రస్తుతం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు....
-ఈ రోజుల్లో రైతు పంట పండించడమే ఒక పెద్ద పోరాటంగా మారింది.......
-విత్తనం నుండి కోత వరకు ప్రతి దశలో కష్టపడుతున్న రైతులకు,.........
-చివరికి తమ పంట అమ్ముకునే సమయంలో కూడా ఇలాంటి ఇబ్బందులు ఎదురవడం చాలా బాధాకరం........
-గతంలో గీసుగొండ, ఊకల్, వంచనగిరి, మొగిలిచర్ల, కొమ్మాల గ్రామాల్లో మొత్తం ఐదు మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.......
-అప్పట్లో రైతులు సమీపంలోనే తమ పంటను సులభంగా విక్రయించుకునే సౌకర్యం ఉండేది.......
-కానీ ప్రస్తుతం కేవలం ఊకల్ ఎలుకుర్తి ప్రాంతాల్లో మాత్రమే రెండు కేంద్రాలు కొనసాగిస్తూన్నారు,........
-కొమ్మాల, గీసుగొండ, వంచనగిరి కేంద్రాలను నిలిపివేయడం జరిగిందని...........
-దీంతో ఈ ప్రాంతాలకు చెందిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు..........
-నేషనల్ ఉమెన్ రైట్స్ కమిటీ వరంగల్ జిల్లా జనరల్ సెక్రెటరీ రేవంత్ రాథోడ్

పరకాల గీసుకొండ ఏప్రిల్ 25 తెలంగాణ పత్రిక



గీసుకొండ మండలంలో దాదాపుగా 16 వేల ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేయబడింది. సగటున ఎకరానికి 35 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని పరిగణిస్తే, మొత్తం ఉత్పత్తి సుమారు 56,000 మెట్రిక్ టన్నులకు చేరుతుంది.ఇంత పెద్ద మొత్తంలో పంట ఉండగా కేవలం రెండు కేంద్రాలు మాత్రమే ఇవ్వడం రైతులకు ఎంతటి ఇబ్బందిని కలిగిస్తుందో అర్థం చేసుకోవాలి.కొమ్మాల, గీసుగొండ, వంచనగిరి పరిసర గ్రామాల రైతులు ఇప్పుడు దూర ప్రాంతాలకు వెళ్లి తమ మక్కలను విక్రయించాల్సి వస్తోంది. ఇది సమయం, ఖర్చు, శ్రమ మూడు విధాలుగా రైతులను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తోంది. ఎండ వేళల్లో ఈ పరిస్థితి మరింత కష్టంగా మారింది. వాస్తవానికి రైతుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని కొనుగోలు కేంద్రాలను పెంచాల్సిన అవసరం ఉంది. కానీ తగ్గించడం అనేది రైతులపై ప్రత్యక్షంగా భారాన్ని మోపిన చర్యగా మారింది. ఇది ప్రజా ప్రయోజనానికి విరుద్ధం మాత్రమే కాకుండా, రైతుల జీవనాధారాన్ని దెబ్బతీసే నిర్ణయం కూడా.కాబట్టి అధికారులు వెంటనే స్పందించి, కొమ్మాల, గీసుగొండ, వంచనగిరి ప్రాంతాల్లో మక్కల కొనుగోలు కేంద్రాలను తక్షణమే పునరుద్ధరించాలి. అవసరమైతే కేంద్రాల సంఖ్యను మరింతగా పెంచి ప్రతి రైతుకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి.లేకపోతే రైతులకు ఇబ్బందులు కలిగించే నిర్ణయాలు తీసుకున్న వారిగా చరిత్రలో నిలిచిపోతారు. రైతులు నిశ్శబ్దంగా ఉండే పరిస్థితిలో లేరు. తమ హక్కుల కోసం రైతులు తగిన విధంగా, చట్టబద్ధంగా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నారని . నేషనల్ ఉమెన్ రైట్స్ కమిటీ వరంగల్ జిల్లా జనరల్ సెక్రెటరీ పేర్కొన్నారు....

## సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ మెప్మా కొనుగోలు కేంద్రంలో పరిశీలన





**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25, తెలంగాణ పత్రిక

రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మెప్మా ఆధ్వర్యంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శనివారం పరిశీలించారు. ముందుగా ధాన్యం కుప్పలు, వసతులు పరిశీలించి.. పలు సూచనలు చేశారు.టార్పాలిన్లు, గన్ని సంచులు, నీటి వసతి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉన్నాయా అని ఆరా తీసి.. పరిశీలించారు. ఇప్పటిదాకా ఎంత ధాన్యం వచ్చింది? సన్న రకం వడ్లు వచ్చాయా? అని అడిగి తెలుసుకున్నారు. రైస్ మిల్లుల కేటాయింపు.. ఆన్లైన్లో వివరాల నమోదు పై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకు వచ్చే రైతులు ప్యాడీ క్లీనర్లు వినియోగించాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. కేటాయించిన మిల్లులకు ధాన్యాన్ని పంపించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రైతులు సన్నరకం వడ్లు సాగు చేయాలని సూచించారు. పరిశీలనలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, తహసీల్దార్ మహేష్ కుమార్ వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల





తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25,

సందర్భంగా దేశవ్యాప్తంగా హిందూ సమ్మేళనాలు జరుగుతున్నాయి. అందులో భాగంగానే ఈశ్వరపురం ఉప మండలం కేంద్రంగా శనివారం ఏప్రిల్ 25వ తేదీన సాయంత్రం హిందూ సమ్మేళన కార్యక్రమం చాలా ఘనంగా జరిగింది. చుట్టుపక్కల 10 గ్రామాల నుంచి ఈ యొక్క హిందూ సమ్మేళనంలో పాల్గొనడం జరిగింది. ఈ యొక్క సమ్మేళనానికి మహిళా వక్తగా శ్రీ కోట్ల చంద్రకళ గారు, ప్రముఖ సామాజికవేత్త. వారు పాల్గొని పంచ పరివర్తన గురించి తెలియజేయడం జరిగింది. సమాజంలో పంచ పరివర్తన అనగా సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ ప్రబోధన్, పౌర విధులు, స్వదేశీ స్వావలంబన అనే ఐదు అంశాల గురించి ప్రస్తావించడం జరిగింది. అంతేకాకుండా కుటుంబ జీవన విలువల గురించి చాలా అద్భుతంగా సమాజానికి సందేశాన్ని ఇవ్వడం జరిగింది. అదే విధంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నుంచి ముఖ్య వక్తగా శ్రీ బోల నాగభూషణం గారు మెదక్ విభాగ్ కార్యవాహ వారు రావడం జరిగింది. వారు సంఘం ఎందుకు ప్రారంభమైంది సంఘం ప్రారంభమై 100 సంవత్సరాల సాధించిన విజయాలు సమాజానికి సంఘం ఏ విధంగా సేవ చేస్తుంది. అదేవిధంగా సమాజంలో ఉన్నటువంటి ప్రజలను సంఘం దేశభక్తులుగా వ్యక్తి నిర్మాణం అనే విషయం ఏ విధంగా జరుపుతుందనేది చాలా అద్భుతంగా వివరించడం జరిగింది అంతేకాకుండా ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య విశిష్ట అతిథిగా విచ్చేసినటువంటి శ్రీ ష.బ్ర. 108 శ్రీ గురు శివయోగి శివాచార్య మహాస్వామి గారు ( శ్రీ గురు గంగాధర శ్రీ కోటి బిల్వ లింగేశ్వర జంగమయ్య గుట్ట తంగడపల్లి ఆశ్రమం) స్వామివారు సమాజం యొక్క సనాతన ధర్మం యొక్క విశిష్టత సమాజంలో మన ధర్మం మనం తెలుసుకోకవడం వల్ల ఇతరుల మన ధర్మం పైన దాడి చేసి మనల్ని అనేక రకాలుగా మతం మారుస్తున్నారు అనే విషయం ప్రస్తావించడం జరిగింది. సమాజం యొక్క సమాజంలో సనాతన ధర్మం యొక్క విశిష్టత సమాజంలో హిందువులు ఖచ్చితంగా వాళ్ళ సంస్కృతి సంప్రదాయాలు పాటించాలి ఎల్లవేళలా సమాజాన్ని హిందూ ప్రపంచానికి శాంతి ఆధారం హిందుత్వం అని చెప్పారు. కేవలం హిందుత్వం ఆధారంగానే ప్రపంచ శాంతి జరుగుతుంది అనే విషయం ప్రస్తావించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో దాదాపుగా 500 మంది మహిళలు వెయ్యి మంది పురుషులు పాల్గొనడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఈశ్వరపురం ఉపమండలం నుండి వచ్చిన ప్రతి ఒక్కరికి గ్రామంలోని శ్రీ లక్ష్మీ వర్తక సంఘం వారు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజలందరూ ఇటువంటి గొప్పనైన కార్యక్రమం ఇదివరకు ఎప్పుడు చూడలేదు భవిష్యత్తులో ఇలాంటివి మున్ముందు ఎన్నో కార్యక్రమాలు రావాలని ఆశిస్తున్నామని తెలియజేయడం జరిగింది.

# బిజినెస్

## జియో నుంచి రూ.459 ప్లాన్... ఇది ఎవరి కోసం అంటే...!




తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25

ప్రముఖ టెలికాం సంస్థ రిలయన్స్ జియో, గేమర్లు మరియు యువతను లక్ష్యంగా చేసుకుని సరికొత్త ప్రీపెయిడ్ ప్లాన్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. 'జియో యూత్ అండ్ గేమింగ్ ప్లాన్' పేరుతో వచ్చిన ఈ ప్లాన్ ధరను రూ.459గా నిర్ణయించారు. డేటాతో పాటు గేమింగ్, ఎంటర్‌టైన్‌మెంట్ ప్రయోజనాలను కూడా ఈ ప్లాన్‌లో అందిస్తున్నారు. ఈ ప్లాన్ వివరాల్లోకి వెళితే, రూ.459 రీచార్జ్‌తో 28 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. ఈ సమయంలో వినియోగదారులకు మొత్తం 61 జీబీ హైస్పీడ్ డేటా అందుబాటులో ఉంటుంది. ఇందులో రోజుకు 2 జీబీ చొప్పున 56 జీబీ డేటాతో పాటు, అదనంగా మరో 5 జీబీ డేటా కూడా అందిస్తారు. అపరిమిత వాయిస్ కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు కూడా ఈ ప్లాన్‌లో భాగంగా ఉన్నాయి. ఈ ప్లాన్ ద్వారా జియో గేమ్స్, క్లౌడ్ గేమింగ్ యాక్సెస్‌ను మై జియో యాప్‌లో పొందవచ్చు. వీటితో పాటు మూడు నెలల పాటు జియో హాట్‌స్టార్ మొబైల్ సబ్‌స్క్రిప్షన్, స్నాప్‌చాట్‌ం సబ్‌స్క్రిప్షన్ ఉచితంగా లభిస్తాయి. ముఖ్యంగా, సుమారు రూ.35,100 విలువైన గూగుల్ జెమినీ ప్రో యాక్సెస్‌ను 18 నెలల పాటు ఉచితంగా అందిస్తుండటం ఈ ప్లాన్‌లో ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. గేమింగ్, సోషల్ మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ ప్రయోజనాలను ఒకేచోట అందించడం ద్వారా యువత సెగ్మెంట్‌లో తమ స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని జియో భావిస్తోంది. ఆసక్తి ఉన్న వినియోగదారులు మై జియో యాప్ లేదా జియో అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఈ ప్లాన్‌ను రీచార్జ్ చేసుకోవచ్చు.

## నేటితో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ కథ ముగిసింది... లైసెన్స్ రద్దు చేసిన ఆర్బీఐ

- పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లైసెన్సును రద్దు చేసిన రిజర్వ్ బ్యాంక్
- వెంటనే బ్యాంకింగ్ కార్యకలాపాలు నిలిపివేయాలని ఆదేశం
- డిపాజిటర్ల ప్రయోజనాలకు విఘాతం కలిగించడమే ప్రధాన కారణం
- బ్యాంకును మూసివేయాలని హైకోర్టును ఆశ్రయించనున్న ఆర్బీఐ
- డిపాజిటర్లందరికీ డబ్బు చెల్లించేంత నగదు ఉందని వెల్లడి




తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రముఖ యూపీఐ ఆధారిత ఆర్థిక సేవల సంస్థ పేటీఎంకు చెందిన పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ లైసెన్సును రద్దు చేసింది. నేడు (ఏప్రిల్ 24వ తేదీన) పనివేళలు ముగిసిన తర్వాత ఈ రద్దు నిర్ణయం అమల్లోకి వస్తుందని ఆర్బీఐ ఒక అధికారిక ప్రకటనలో స్పష్టం చేసింది. బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949, సెక్షన్ 22(4) కింద ఈ చర్యలు తీసుకున్నట్లు ఆర్బీఐ తెలిపింది. ఈ నిర్ణయంతో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ తక్షణమే ఎలాంటి బ్యాంకింగ్ కార్యకలాపాలు నిర్వహించకుండా నిషేధం విధించింది. బ్యాంకును పూర్తిగా మూసివేసే (వైండింగ్ అప్) ప్రక్రియ కోసం హైకోర్టును ఆశ్రయించనున్నట్లు కూడా వెల్లడించింది. అయితే, డిపాజిటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆర్బీఐ భరోసా ఇచ్చింది. బ్యాంకు వద్ద ఉన్న డిపాజిటర్లందరికీ వారి డబ్బును తిరిగి చెల్లించేందుకు సరిపడా నగదు నిల్వలు ఉన్నాయని స్పష్టం చేసింది. బ్యాంకు కార్యకలాపాలు డిపాజిటర్ల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా ఉండటం, యాజమాన్యం తీరు ప్రజాప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉండటం, లైసెన్స్ షరతులను ఉల్లంఘించడం వంటి కారణాలతో లైసెన్సును రద్దు చేసినట్లు ఆర్బీఐ వివరించింది. గతంలో 2022 మార్చి నుంచి కొత్త కస్టమర్ల చేరికపై, 2024 జనవరి నుంచి డిపాజిట్లు, టాప్-అప్‌లపై ఆర్బీఐ ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా పూర్తిస్థాయిలో లైసెన్సును రద్దు చేస్తూ కఠిన నిర్ణయం తీసుకుంది.

## 'పేటీఎం బ్యాంక్' లైసెన్స్ రద్దు.. మరి యూపీఐ పనిచేస్తుందా?.. క్లారిటీ ఇచ్చిన కంపెనీ




తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25

ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ పేటీఎంకు చెందిన పేమెంట్స్ బ్యాంక్ లైసెన్స్‌ను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) రద్దు చేసింది. కస్టమర్ల వివరాల సేకరణలో లోపాలు, నిబంధనల ఉల్లంఘనల కారణంగా రెండేళ్ల క్రితం ప్రారంభమైన ఆంక్షల ప్రక్రియ చివరికి లైసెన్స్ రద్దుతో ముగిసింది. డిపాజిటర్ల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా బ్యాంక్ కార్యకలాపాలు సాగాయని ఆర్బీఐ ఈ నిర్ణయానికి గల కారణాలను స్పష్టం చేసింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆర్బీఐ ఆంక్షలు 2022లోనే మొదలయ్యాయి. తొలుత కొత్త కస్టమర్లను చేర్చుకోవడాన్ని నిషేధించింది. ఈ ఏడాది జనవరిలో ఆంక్షలను మరింత కఠినతరం చేస్తూ కొత్త డిపాజిట్లు, క్రెడిట్ లావాదేవీలు, వ్యాలెట్ టాప్-అప్‌లను పూర్తిగా నిలిపివేసింది. 2024 మార్చి 15 నాటికి ఎలాంటి కొత్త నిధుల స్వీకరణను అనుమతించలేదు. దీంతో బ్యాంకింగ్ కార్యకలాపాలు దాదాపుగా స్తంభించిపోయాయి. అప్పటి నుంచి కేవలం ఖాతాల్లో ఉన్న నగదును విత్‌డ్రా చేసుకునేందుకు మాత్రమే అనుమతి ఉంది. తాజా లైసెన్స్ రద్దుతో బ్యాంక్ కార్యకలాపాలు అధికారికంగా ముగిసినట్లయింది. ఈ సందర్భంగా ఆర్బీఐ కీలక వ్యాఖ్యలు చేసింది. "బ్యాంక్ యాజమాన్యం తీరు ప్రజా ప్రయోజనాలకు, డిపాజిటర్ల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో బ్యాంకును కొనసాగించడానికి అనుమతించడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదు" అని తన ఉత్తర్వుల్లో పేర్కొంది. వన్97 కమ్యూనికేషన్స్, పేటీఎం వ్యవస్థాపకుడు విజయ్ శేఖర్ శర్మకు పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌లో వరుసగా 51%, 49% వాటాలు ఉన్నాయి. 2015 ఆగస్టులో ఈ బ్యాంక్‌కు లైసెన్స్ లభించింది. నిబంధనల ప్రకారం ఈ బ్యాంక్ చిన్న మొత్తంలో డిపాజిట్లు స్వీకరించగలదు కానీ రుణాలు ఇవ్వలేదు. పేమెంట్స్ బ్యాంక్ లైసెన్స్ రద్దు తమ వ్యాపారంపై ఎలాంటి ఆర్థిక ప్రభావం చూపదని పేటీఎం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్ స్పష్టం చేసింది. ఆర్బీఐ ఆంక్షల తర్వాత పేటీఎం తన ప్రధాన చెల్లింపుల సేవలను బ్యాంకింగ్ విభాగం నుంచి వేరు చేసింది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) అనుమతితో భాగస్వామ్య బ్యాంకుల ద్వారా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) సేవలను కొనసాగించడానికి అనుమతి పొందింది.

## ఎంగిడి ఆరోగ్యం నిలకడగా ఉంది: ఐపీఎల్ నిర్వాహకుల అప్ డేట్




తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ పేసర్ లుంగీ ఎంగిడి తీవ్రంగా గాయపడ్డాడు. ఫీల్డింగ్ చేస్తూ తలకు గాయం కావడంతో అతడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో మైదానంలో కాసేపు ఆందోళనకర వాతావరణం నెలకొంది. అయితే, ఎంగిడి ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఐపీఎల్ నిర్వాహకులు అధికారికంగా ప్రకటించారు. పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్ సందర్భంగా ఓ క్యాచ్ అందుకునే ప్రయత్నంలో ఎంగిడి కిందపడిపోయాడు. ఈ క్రమంలో అతడి తల నేలకు బలంగా తగిలింది. వెంటనే తీవ్రమైన తలనొప్పి, మెడనొప్పిగా ఉందని చెప్పడంతో, జట్టు ఫిజియోలు ప్రాథమిక చికిత్స అందించారు. ముందు జాగ్రత్త చర్యగా అతడిని అంబులెన్స్‌లో సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఎంగిడి ఆరోగ్యం నిలకడగా ఉందని, కాసేపట్లో అతడిని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేయనున్నారని ఐపీఎల్ నిర్వాహకులు తమ ప్రకటనలో తెలిపారు. ఈ అప్‌డేట్‌తో ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం, అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా, ఎంగిడి స్థానంలో విప్రజ్ నిగమ్‌ను కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా జట్టులోకి తీసుకున్నారు.

## వారు నా ప్రతిభను గుర్తించలేదు.. పాక్ క్రికెటర్ సంచలన వ్యాఖ్యలు




తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25

పాకిస్థాన్ క్రికెటర్ జాఫర్ గోహర్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. త్వరలో ఇంగ్లండ్ జాతీయ జట్టు తరపున బరిలోకి దిగాలని భావిస్తున్నాడు. ఇప్పటికే ఈ లెఫ్ట్ హ్యాండ్ స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్‌కు బ్రిటిష్ పౌరసత్వం ఉంది. లాహోర్‌లో జన్మించిన గోహర్ 2015లో పాకిస్థాన్ తరపున అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. చివరగా 2021లో న్యూజిలాండ్‌తో టెస్ట్ మ్యాచ్ ఆడాడు. స్వల్పకాల అంతర్జాతీయ కెరీర్‌లో 2 వికెట్లు తీసి, 86 పరుగులు చేసిన గోహర్.. దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన ట్రాక్ రికార్డు ఉంది. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 343 వికెట్లు తీసి, 3098 పరుగులు సాధించాడు. ఇలా దేశీయ క్రికెట్‌లో చక్కగా రాణిస్తున్నప్పటికీ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తనను పట్టించుకోలేదని గోహర్ తీవ్ర అసంతృప్తిలో ఉన్నాడు. ముఖ్యంగా ఏసీసీ ఛైర్మన్ మోసిన్ నఖ్వీ నేతృత్వంలోని బోర్డు, సెలక్షన్ కమిటీ తన ప్రతిభను గుర్తించలేదని బహిరంగ ఆరోపణలు చేశాడు. గోహర్ దేశీయ దేశవాళీ క్రికెట్‌తో పాటు ఇంగ్లండ్ కౌంటీ క్రికెట్‌లోనూ సత్తా చాటాడు. అయితే పాక్ సెలక్షన్ కమిటీ గోహర్ కౌంటీ ప్రదర్శనలను పరిగణలోకి తీసుకోలేదు. ఓ సెలెక్టర్ ఏకంగా గోహర్ కౌంటీ ప్రదర్శనలను చిత్తు కాగితాలపై లెక్కలంటూ తీసిపారేశాడు. దీంతో విసిగిపోయిన అతను ఇంగ్లండ్‌కు మకాం మార్చి, అక్కడ జాతీయ జట్టు అవకాశాల కోసం ప్రయత్నిస్తున్నాడు. విదేశీ ఆటగాడిగా గ్లౌసెస్టర్‌షైర్ తరపున నాలుగు సీజన్లు ఆడిన తర్వాత, అతడికి బ్రిటిష్ పౌరసత్వం జారీ చేయబడింది. ప్రస్తుతం మిడిల్సెక్స్ తరపున స్థానిక ఆటగాడిగా ఆడుతున్నాడు. ఆ జట్టు తరపున 164 పరుగులు చేసి, ఐదు వికెట్లు పడగొట్టి అద్భుతమైన ఫామ్‌ను కనబరిచాడు. ఇంగ్లండ్ జట్టులో ప్రస్తుతం నాణ్యమైన స్పిన్ బౌలర్ల కొరత ఉంది. షోయబ్ బషీర్, రెహాన్ అహ్మద్, విల్ జాక్స్ వంటి ఆటగాళ్లు ఉన్నప్పటికీ, స్థిరమైన ఎడమచేతి స్పిన్నర్ అవసరం ఉంది. ఈ నేపథ్యంలో గోహర్‌కు అవకాశం లభించే అవకాశాలు మెరుగ్గా కనిపిస్తున్నాయి. అవకాశం వస్తే సిద్ధంగా ఉంటానని గోహర్ స్పష్టం చేశాడు. ఇప్పటికే ఇంగ్లండ్ జట్టులో జోఫ్రా ఆర్చర్, బాయ్డ్ రాంకిన్, ఇయాన్ మోర్గాన్ వంటి ఇతర దేశాలకు చెందిన పలువురు ప్రముఖ ఆటగాళ్లు ఉన్న సంగతి తెలిసిందే.

# స్పోర్ట్స్

## అరుణ్ జైట్లీ స్టేడియంలో కేఎల్ రాహుల్ రికార్డుల మోత




తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఢిల్లీ క్యాపిటల్స్ స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ సరికొత్త రికార్డులతో దుమ్మురేపాడు. నిలకడకు మారుపేరుగా నిలుస్తూనే, విధ్వంసకర ఇన్నింగ్స్‌లతో తన ప్రత్యేకతను చాటుకున్నాడు. ముఖ్యంగా ఇవాళ ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌పై అద్భుత ప్రదర్శన చేశాడు.

**152 పరుగులతో రికార్డ్**

ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ బౌలర్లను ఊచకోత కోసిన రాహుల్, కేవలం 152 బంతుల్లోనే నాటౌట్‌గా నిలిచి, ఐపీఎల్ లో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన భారత బ్యాటర్ గా రికార్డు పుటల్లోకెక్కాడు. అంతేకాదు, ఓవరాల్ గా ఐపీఎల్ చరిత్రలో మూడో అత్యధిక వ్యక్తిగత స్కోరు నమోదు చేశాడు. ఈ జాబితాలో క్రిస్ గేల్ (175లి), బ్రెండన్ మెకల్లమ్ (158లి) మాత్రమే అతని కన్నా ముందున్నారు. అంతేకాకుండా, పురుషుల టీ20 క్రికెట్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసింది కూడా రాహులే. గతంలో తిలక్ వర్మ 151 పరుగులు చేయగా, ఇప్పుడు 152 పరుగులతో రాహుల్ ఆ రికార్డును తన పేరిట లిఖించకున్నాడు.

# అలాంటి ప్రపంచాన్ని ఎప్పుడూ చూడలేదు: 'టాక్సిక్' పై రుక్మిణీ వసంత్

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25



"కాంతార: ఏ లెజెండ్ చాప్టర్ 1" చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి రుక్మిణీ వసంత్, ప్రస్తుతం యశ్ హీరోగా నటిస్తున్న "టాక్సిక్: ఏ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్-అప్స్" సినిమాలో నటిస్తున్నారు. ఇటీవల మీడియాతో మాట్లాడిన ఆమె, ఈ సినిమా గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. సినిమా భారీతనం, తెరపై ఆవిష్కరించబోతున్న ప్రపంచం గురించి ఆమె వివరించారు. ఈ సినిమా రేంజ్ చాలా పెద్దదని, తానిప్పటి వరకు ఇంత భారీ చిత్రాన్ని చూడలేదని రుక్మిణీ అన్నారు. "దీని స్కేల్ నేను ఇప్పటివరకు చూడని స్థాయిలో ఉంది" అని ఆమె పేర్కొన్నారు. దర్శకురాలు గీతూ మోహన్‌దాస్, హీరో యశ్ కలిసి ఓ సరికొత్త ప్రపంచాన్ని నిర్మిస్తున్నారని ఆమె ప్రశంసించారు. "మా డైరెక్టర్ గీతూ, స్టార్ యశ్ నిర్మిస్తున్న ప్రపంచం చాలా విస్తృతమైనది, కొత్తది. ఇది నాకు చాలా మార్గదర్శకంగా అనిపిస్తోంది. ఈ కొత్త ప్రపంచానికి ప్రేక్షకులు ఎలా స్పందిస్తారో చూడాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని ఆమె తెలిపారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ పతాకాలపై వెంకట్ కె. నారాయణ, యశ్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో యశ్‌తో పాటు నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, హ్యూమా ఖురేషీ, రుక్మిణీ వసంత్, అక్షయ్ ఒబెరాయ్ వంటి భారీ తారాగణం ఉంది. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళం, మలయాళం, హిందీతో పాటు పలు అంతర్జాతీయ భాషల్లో విడుదల చేయనున్నారు. "టాక్సిక్" సినిమాతో పాటు, రుక్మిణీ వసంత్ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న 'డ్రాగన్' (పేరు పరిశీలనలో ఉంది) చిత్రంలో కూడా నటిస్తున్నారు. మరికొన్ని ప్రాజెక్టులు కూడా ఆమె చేతిలో ఉన్నట్లు తెలుస్తోంది.

## 'ఠాగూర్' సినిమా చేజారడం బాధించింది: రాజశేఖర్

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25



మెగాస్టార్ చిరంజీవి నటించిన 'ఠాగూర్' చిత్రం ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాపై యాంగ్రీ హీరో రాజశేఖర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వాస్తవానికి ఈ సినిమా రాజశేఖర్ చేయాల్సిందట. తమిళంలో విజయ్ కాంత్ నటించిన 'రమణ' చిత్రం చూడగానే, ఆ కథ రాజశేఖర్ కు బాగా నచ్చింది. ఆ రీమేక్ హక్కులను తానే సొంతం చేసుకోవాలని గట్టిగా ప్రయత్నించారట. కొన్ని రాజకీయ, వ్యాపార కారణాల వల్ల ఆ కథ చిరంజీవి, నిర్మాత మధు వద్దకు వెళ్ళింది. చివరకు వినాయక్ దర్శకత్వంలో అది 'ఠాగూర్'గా మారి ఇండస్ట్రీ రికార్డులను తిరగరాసింది. దీని పై రాజశేఖర్ మాట్లాడుతూ... "ఆ సినిమా నేను చేసి ఉంటే నా కెరీర్ మరోలా ఉండేది. అవకాశం చేజారడం అప్పట్లో బాధ కలిగించినా, చిరంజీవి ఆ పాత్రకు పూర్తి న్యాయం చేశారు" అని భావోద్వేగానికి లోనయ్యారు.


# 'హ్యాపీరాజ్' ( అమెజాన్ ప్రైమ్) మూవీ రివ్యూ!

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25



జీవీ ప్రకాశ్ కుమార్ తన బాడీ లాంగ్వేజ్ కి తగిన కథలను .. పాత్రలను ఎంచుకుంటూ ముందుకు వెళుతున్నాడు. ఆయన సినిమాలకి ఓటీటీ ఫ్లాట్ ఫామ్స్ పై కూడా మంచి ఆదరణ లభిస్తోంది. ఈ నేపథ్యంలో ఆయన తాజా చిత్రంగా రూపొందినదే 'హ్యాపీరాజ్'. మరియా రాజా దర్శకత్వం వహించిన ఈ సినిమా, మార్చి 27వ తేదీన థియేటర్లకు వచ్చింది. తెలుగు ఆడియన్స్ ను కూడా పలకరించిన ఈ సినిమా, ఈ రోజు నుంచి ' అమెజాన్ ప్రైమ్'లో స్ట్రీమింగ్ అవుతోంది. హ్యాపీరాజ్ (జీవీ ప్రకాశ్ కుమార్) ఓ మారుమూల గ్రామానికి చెందిన యువకుడు. అతని తండ్రి (జార్జ్ మరియన్) ఓ బడిపంతులు. అతని రూపం కారణంగా అందరూ 'గుర్రం గుడ్డు' అంటూ ఆటపట్టిస్తుంటారు. ఆ మాటలను పట్టించుకోకుండా అతను తన పని తాను చేసుకు వెళుతుంటాడు. తనని ఏ అమ్మాయి ప్రేమించకపోవడానికి .. పెళ్లి చేసుకుంటానని ముందుకు రాకపోవడానికి తన తండ్రియే కారణమని హ్యాపీరాజ్ భావిస్తాడు. ఈ సమస్య నుంచి తాను గట్టెక్కాలంటే, తన తండ్రి ఎవరనేది తెలియని చోటుకు వెళ్లాలని నిర్ణయించుకుంటాడు. అలా బెంగుళూర్ వెళ్లిన హ్యాపీరాజ్, అక్కడ ఒక సంస్థలో జాబ్ సంపాదిస్తాడు. తన టాలెంట్ తో ఎదుగుతూ, 'కావ్య' (గౌరీప్రియ)ను ముగ్గులోకి దింపుతాడు. కావ్య తండ్రి రాజీవ్ (అబ్బాస్) శ్రీమంతుడు. హ్యాపీరాజ్ టాలెంట్ గురించి తెలుసుకున్న రాజీవ్, తన కూతురును అతనికిచ్చి వివాహం చేయాలని నిర్ణయించుకుంటాడు. అతని పేరెంట్స్ ను పిలిపించమనీ .. పెళ్లి గురించి మాట్లాడదామని అంటాడు. దాంతో హ్యాపీరాజ్ అయోమయంలో పడతాడు. తన పేరెంట్స్ పల్లెటూరుకు చెందినవాళ్లు. సిటీ కల్చర్ గురించి పెద్దగా తెలియని వాళ్లు. ముఖ్యంగా తన తండ్రి రూపాన్ని చూసి రాజీవ్ వాళ్లు ఏమనుకుంటారోనని ఆందోళన చెందుతాడు. తన తండ్రి కారణంగా ఈ పెళ్లి సంబంధం కూడా చెడిపోవడం ఖాయమని భావిస్తాడు. రాజీవ్ .. కావ్య మాట కాదనలేక ఊరు నుంచి వాళ్లను రప్పిస్తాడు. అప్పుడు ఏం జరుగుతుంది? ఆ సంఘటనతో కథ ఎలాంటి మలుపు తిరుగుతుంది? పెళ్లి విషయంలో హ్యాపీరాజ్ – కావ్యలకు ఎదురయ్యే సవాళ్లు ఎలాంటివి? అనేది కథ. కొంతమంది పిల్లలు తమ తల్లిదండ్రులు ఎవరనేది చెప్పుకోవడానికి సిగ్గుపడుతూ ఉంటారు. వీధుల్లో వాళ్లతో కలిసి నడవడానికి ఇబ్బందిపడుతూ ఉంటారు. తమ స్నేహితులకు వాళ్లను పరిచయం చేయడానికి నామోషీగా ఫీలవుతారు. వాళ్లకి దూరంగా ఎగరాలని ఆశపడతారు. అలాంటి ఆలోచనలతో పెరిగిన ఒక కొడుకు కథ ఇది. ఇక చాలామంది జీవితంలో కష్టపడే పైకొస్తారు. కానీ జీవితంలో సక్సెస్ అయిన తరువాత తమ మూలలను మరిచిపోతారు. మోడ్రన్ కల్చర్ మోజులో బ్రతుకుతూ, దానికి దూరంగా బ్రతుకుతున్న వారిని చిన్నచూపు చూస్తుంటారు. డబ్బు ద్వారానే గౌరవం దక్కుతుందని భావిస్తారు .. డబ్బున్న వారితోనే స్నేహాన్ని కోరుకుంటూ ఉంటారు. ఉదయం నిద్రలేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునేంత వరకూ స్టేటస్ గురించి మాత్రమే ఆలోచించే ఒక తండ్రి కథ ఇది. విభిన్నమైన స్వభావాలు కలిగిన మనుషుల చుట్టూ దర్శకుడు ఈ కథను అల్లుకుంటూ వెళ్లాడు. పల్లెటూరు మనుషుల జీవన విధానాన్ని .. పట్నం మనుషుల లైఫ్ స్టైల్ ను అద్దంలో చూపించే ప్రయత్నం చేశారు. మన సంస్కృతి సంప్రదాయాలు పల్లెల్లోనే మనుగడ కొనసాగిస్తున్నాయి. పట్నాల్లో అవి అవమానానికి గురవుతున్నాయనే విషయాన్ని ఆవిష్కరించిన తీరు బాగుంది. హీరో ఫ్యామిలీ అంతా పట్నానికి తరలిరావడం .. హీరోయిన్ ఫ్యామిలీ అంతా పల్లెటూరికి వెళ్లడం వంటి సందర్భాలు, అక్కడ నడిచిన సన్నివేశాలు మనసుకు హత్తుకుపోతాయి. ఈ క్రమంలో వచ్చే హీరో తండ్రి ఫ్లాష్ బ్యాక్, మరింత లోతుగా నాటుకుంటుంది. సమస్యను అర్థం చేసుకోవడమే పెద్దరికం .. దానిని పరిష్కరించడం కోసం తన ఇగోను సైతం పక్కన పెట్టడమే పెద్దరికం అంటూ సాగే సన్నివేశాలు ప్రేక్షకుల హృదయాలను బలంగా పట్టుకుంటాయి. డబ్బు .. చదువు .. అందమైన రూపం చూసి గౌరవించడం కరెక్టు కాదు. ఆదుకునే మనసు .. సాయం చేసే గుణం .. మానవత్వాన్ని కలిగి ఉండటమే నిజమైన మనిషి లక్షణమనే సన్నివేశాలు ఆలోచింపజేస్తాయి. పిల్లలు ఎదుగుతూ ఉంటే, తమ పిల్లలని చెప్పుకుని పేరెంట్స్ మురిసిపోతుంటారు. ఎంత ఎదిగినా తన తల్లిదండ్రులు ఎవరనేది గర్వంగా చెప్పుకోవడమే పిల్లల నిజమైన వ్యక్తిత్వానికి నిదర్శనమంటూ ఇచ్చిన సందేశం ఆకట్టుకుంటుంది. జీవీ ప్రకాశ్ కుమార్ .. గౌరీప్రియ నటన బాగుంది. చాలాకాలం తరువాత రీ ఎంట్రీ ఇచ్చిన అబ్బాస్ కీ , మంచి రోల్ పడిందనే చెప్పాలి. జార్జ్ మరియన్ పాత్ర ఈ సినిమా మొత్తానికి కీలకమని చెప్పాలి. ఆయన చేసిన చెప్పుకోదగిన పాత్రలలో ఇది ఒకటిగా నిలిచిపోతుంది. ఆయన నటన ఈ సినిమాకి హైలైట్ గా నిలుస్తుంది. మదన్ క్రిస్టోఫర్ ఫొటోగ్రఫీ .. జస్టిన్ ప్రభాకరన్ సంగీతం .. సెల్వ ఎడిటింగ్ ఫరవాలేదు. లవ్ .. సున్నితమైన భావోద్వేగాలు .. కామెడీ .. తండ్రీకొడుకుల మధ్య సాగే ఎమోషన్స్ .. విలేజ్ – సిటీ నేపథ్యాలలో నడిచే బలమైన సన్నివేశాలు .. మనసును తడిచేసే క్లైమాక్స్ .. యూత్ కి అవసరమైన సందేశం కారణంగా ఈ సినిమా మంచి మార్కులు కొట్టేస్తుంది. ఫ్యామిలీతో కలిసి చూడదగిన కంటెంట్ అనే చెప్పాలి.

## అక్షయ్ కుమార్ కూతురిని వేధించిన వ్యక్తి అరెస్ట్



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25

అక్షయ్ కుమార్ కుమార్తె నితారను ఆన్‌లైన్ గేమింగ్ వేదికగా వేధించిన నిందితుడిని మహారాష్ట్ర సైబర్ క్రైమ్ పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేశారు. అతడిని కోర్టులో ప్రవేశపెడుతున్నట్టు పోలీసులు వెల్లడించారు. ఈ అరెస్టుపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ముంబైలో జరిగిన సైబర్ అవగాహన సదస్సులో అక్షయ్ కుమార్ స్వయంగా తన కూతురికి ఎదురైన అనుభవాన్ని వెల్లడించిన సంగతి తెలిసిందే. వేధింపుల విషయానికి వెళితే... 13 ఏళ్ల నితార వీడియో గేమ్ ఆడుతున్న సమయంలో ఒక అపరిచితుడు ఆమెతో పరిచయం పెంచుకున్నాడు. మొదట బాగా ఆడుతున్నావంటూ ప్రశంసించి, ఆ తర్వాత అసభ్యకరమైన మెసేజ్‌లు (నగ్న చిత్రాలు పంపాలని) పంపుతూ బెదిరింపులకు పాల్పడ్డాడు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో నితార ఏమాత్రం భయపడకుండా వెంటనే ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి, తన తల్లి ట్వింకిల్ ఖన్నాకు విషయాన్ని వివరించింది. ఆమె తీసుకున్న ఈ నిర్ణయం వల్ల నిందితుడిని పట్టుకోవడం సులభమైందని పోలీసులు తెలిపారు. మరోవైపు, పిల్లలకు మొబైల్ ఇచ్చేటప్పుడు తల్లిదండ్రులు ఎంత జాగ్రత్తగా ఉండాలో ఈ ఘటన హెచ్చరిస్తోంది. ఏ సమస్య వచ్చినా భయం లేకుండా తల్లిదండ్రులతో పంచుకునేలా పిల్లలకు గైడెన్స్ ఇవ్వాలని అక్షయ్ పేర్కొన్నారు.

## 'నా పేరు కరసామి'.. పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో ధనుష్ 'కర' టీజర్ రిలీజ్

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 25




విలక్షణ నటుడు ధనుష్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కర'. విఘ్నేశ్ రాజా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా తెలుగు టీజర్‌ను శుక్రవారం మేకర్స్ విడుదల చేశారు. టీజర్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా, పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో సినిమాపై అంచనాలను భారీగా పెంచింది. ఏప్రిల్ 30న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. తెలుగు రాష్ట్రాల్లో విఘ్నేశ్వర ఎంటర్టైన్మెంట్స్, ఆర్ స్టార్ లాజిస్టిక్స్ పతాకాలపై సిహెచ్ సతీష్ కుమార్, రాజేష్ కుమార్ బొబ్బర ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. టీజర్‌లో వినిపించిన డైలాగ్స్ సినిమా కథాంశాన్ని, హీరో పాత్ర తీవ్రతను స్పష్టం చేస్తున్నాయి. "పంటో.. గడ్డో, పాపమో.. పుణ్యమో, తను నాటింది.. తనే నరుక్కోవాలి. నేను నాటిన విత్తనం ఇప్పుడు కోత కొచ్చింది. అంత కంటే ముందు నామీద పడ్డ మచ్చని తుడిచేయాలి. నన్ను నమ్ముకున్న వారిని ముందుకు తీసుకెళ్లాలి. నా పేరు కరసామి" అంటూ ధనుష్ చెప్పే సంభాషణలు ఆకట్టుకుంటున్నాయి. తనపై పడిన నిందను తుడిచివేసి, తన వారిని కాపాడుకునే ఓ యువకుడి ప్రయాణమే ఈ సినిమా అని టీజర్ చూస్తే అర్థమవుతోంది. టైటిల్ పాత్ర పోషిస్తున్న ధనుష్, ఇందులో పలు విభిన్న షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించనున్నారు. ఒకవైపు సమస్యలతో సతమతమయ్యే యువకుడిగా, మరోవైపు ఎమోషన్స్‌ను అదుపులో పెట్టుకున్న పరిణతి చెందిన వ్యక్తిగా ఆయన నటనలో వేరియేషన్స్ ఆకట్టుకోనున్నాయి. కుష్మిత గణేష్ సమర్పణలో డాక్టర్ ఇషారి కె. గణేష్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ధనుష్ సరసన 'ప్రేమలు' ఫేమ్ మమిత బైజు హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్లకు మంచి స్పందన రాగా, తాజాగా విడుదలైన టీజర్‌తో సినిమాపై బజ్ మరింత పెరిగింది. యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ జీవీ ప్రకాష్ కుమార్ అందించిన నేపథ్య సంగీతం టీజర్‌కు ప్రధాన బలంగా నిలిచింది. థేని ఈశ్వర్ సినిమాటోగ్రఫీ విజువల్స్‌ను మరో స్థాయిలో నిలబెట్టింది. కె.ఎస్. రవికుమార్, కరుణాస్, జయరామ్, పృథ్వీ పాండియరాజన్, సూరజ్ వెంజరమూడు, ఎం.ఎస్. బాస్కర్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషించారు. త్వరలోనే చిత్ర ట్రైలర్‌ను విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143